పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 50 | గురువారం 21-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# విజయ్‌కు మిత్రపక్షాల సెగ!

**అన్నాడీఎంకే నేతలను మంత్రులుగా తీసుకోవద్దని డిమాండ్**

**కాదంటే మద్దతుపై పునరాలోచన చేస్తామని స్పష్టీకరణ**

**తమిళనాట నేడు మంత్రివర్గ విస్తరణ**

**చెన్నై, మే 20**



తమిళనాడు అధికార పార్టీ టీవీకేకు ఆదిలోనే తలనొప్పులు ఎదురయ్యాయి. అన్నాడీఎంకే అసమ్మతి ఎమ్మెల్యేలు కూడా సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో సదరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే.. ఊరుకునేది లేదని టీవీకేకు మద్దతు ఇస్తున్న సీపీఎం, సీపీఐ, వీసీకే పార్టీలు తేల్చి చెప్పారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకుంటే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే విషయంపై పునరాలోచన చేస్తామని హెచ్చరించాయి. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, సీపీఐ కార్యదర్శి వీరపాండ్యన్, వీసీకే అధినేత తిరుమావళవన్ ప్రకటించారు. బుధవారం వారు వేర్వేరుగా మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీతో చేతులు కలిపి ఎన్నికల్లో పోటీ చేసిన అన్నాడీఎంకే తరఫున వారు విజయం సాధించారని గుర్తు చేశారు. అలాంటి వారిని సీఎం విజయ్ తన మంత్రివర్గంలోకి తీసుకోవడం ఏమాత్రం సబబు కాదని స్పష్టం చేశారు. అన్నాడీఎంకే అసమ్మతి ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకోబోమని తమకు గతంలోనే టీవీకే నేతలు చెప్పారని తెలిపారు. ఆ హామీకి సీఎం విజయ్ కట్టుబడి ఉండాలన్నారు. మరోవైపు, గురువారం విజయ్ తన మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నారు. ఉదయం 10 గంటలకు లోక్‌భవన్‌లో గవర్నర్ అర్లేకర్ నూతన మంత్రులతో ప్రమాణం చేయించనున్నారు. కాగా, టీవీకేకు మద్దతు ఇస్తున్న కాంగటి?ప్రకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని విజయ్ నిర్ణయించారు. ఇక వీసీకే, ఐయూఎంఎల్‌లను కూడా మంత్రివర్గంలో చేరాలంటూ టీవీకే బహిరంగ ఆహ్వానం పంపింది. వారికి చెరొక మంత్రి పదవి ఇవ్వాలని విజయ్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, టీవీకే మంత్రివర్గం ఉమ్మడి కుటుంబంలా సామాజిక న్యాయం కోసం పాటుపడేలా ఉండాలని సీఎం విజయ్ భావిస్తున్నారని మంత్రి ఆదవ్ అర్జున తెలిపారు. అన్నాడీఎంకే అసమ్మతి వర్గాన్ని తాము మిత్ర పక్షంగానే భావిస్తామన్నారు.

# ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో రాజీ వద్దు

**అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు**

**నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలి**

**ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలకు జూన్‌లో శంకుస్థాపన**

**పెట్టుబడుల ఆకర్షణకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట విభాగం**

**ఫ్యూచర్‌సిటీలో ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు,సివిల్ సర్వీస్ అధికారులకు 500 ఎకరాల కేటాయింపు**

**1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు**

**జిల్లాలకూ ఐటీ కంపెనీలు వచ్చేలా చర్యలు**

**3 నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టీ-ఫైబర్‌తో అనుసంధానం**

**ఐటీ, పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్, మే 20**

ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో (కర్బన ఉద్గారాలు లేని) సిటీ తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం బోధి పెవిలియన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ బయట కూడా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల (జీసీసీలు) ఏర్పాటు కోసం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించాలని, ఈ మేరకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలన్నారు. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలని.. 'బియాండ్ క్యూర్' (కోర్ అర్బన్ రీజియన్) ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ విస్తరణ పెద్దగా లేని చోట్ల కూడా డేటా సెంటర్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని.. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రహదారుల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూడు నెలల్లో టీ ఫైబర్‌కు అనుసంధానం కావాల్సిందేనని స్పష్టం చేశారు. దీనిపై త్వరలో సమీక్ష నిర్వహించాలని సీఎస్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే టీ-ఫైబర్‌కు మారిన ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.54 కోట్ల ఆర్డర్లు వచ్చినట్లు సంబంధిత అధికారులు సీఎంకు తెలిపారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

# 92 మంది ఖైదీలకు క్షమాభిక్ష

**ఫైలుకు గవర్నర్ ఆమోదం**



**హైదరాబాద్, మే 20**

రాష్ట్ర ప్రభుత్వం 92 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష(రెమిషన్) ప్రసాదించింది. క్షమాభిక్ష కోసం ప్రభుత్వం పంపిన ఈ 92మంది ఖైదీల జాబితాకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదముద్ర వేశారు. ప్రభుత్వం పంపిన క్షమాభిక్ష ప్రతిపాదనలపై గవర్నర్ బుధవారం ఉదయం లోక్‌భవన్‌లో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా, ఐజీ మురళీ బాబు హాజరయ్యారు. సమావేశం అనంతరం ప్రతిపాదిత జాబితాను గవర్నర్ ఆమోదించి ప్రభుత్వానికి పంపించారు. వీరిలో 86 మంది పురుష ఖైదీలు, ఆరుగురు మహిళా ఖైదీలు ఉన్నారు. గవర్నర్ ఆమోదం తెలిపిన ఫైల్ ప్రభుత్వానికి చేరింది. అయితే, ఖైదీల విడుదలకు ప్రభుత్వం జీవో జారీ చేయాల్సి ఉంది. ఆ తర్వాతే ఖైదీలు జైళ్ల నుంచి విడుదల అవుతారు. తెలంగాణ అవతరణ దినోత్సవం(జూన్ 2) రోజున ఖైదీలు విడుదల అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, జూన్ 2న 213 మంది ఖైదీలకు ప్రత్యేక రెమిషన్ మంజూరు చేసింది. వీరిలో 178 మంది పురుషులు, 35 మంది మహిళా ఖైదీలు ఉన్నారు.

# నా శవంపైనా కాషాయ జెండానే కప్పాలి

**- బీజేపీ కార్యకర్త ఎవరైనా ఇదే కోరుకుంటారు**

**- బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టింది మేమే**

**- ఆ కోపంతోనే పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నారు - ఫేక్‌గాళ్ల ఆరోపణలపై స్పందించనక్కర్లేదు**

**- కొడుకుపై ఆరోపణలొస్తే పోలీసులకు అప్పగించా - మీడియాతో బండి సంజయ్**



**హైదరాబాద్, మే 20**

"నేను చనిపోయాక నా శవంపైనా కాషాయ జెండా కప్పాలన్నదే నా చివరి కోరిక. బీజేపీలో కమిట్‌మెంట్‌తో పని చేసే కార్యకర్త ఎవరైనా ఇదే కోరుకుంటారు" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తాను కొత్త పార్టీ పెడుతున్నానని, కేంద్ర కేబినెట్ నుంచి తనను బర్తరఫ్ చేయబోతున్నారనే ప్రచారాలను ఆయన ఖండించారు. ఫేక్‌గాళ్ల ప్రచారాలపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్‌కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. 'సంజయ్.. ఆప్ సంఘర్ష్ కరో.. హమ్ తుమ్హారే సాథ్ హై' అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంజయ్‌తో సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నేతలతో కలిసి సంజయ్ మీడియాతో మాట్లాడారు. తాను కొత్త పార్టీ పెడుతున్నానన్న ప్రచారంపై స్పందిస్తూ.. ఫాల్తుగాళ్లు చేసే ప్రచారాలకు స్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. క్యాబినెట్ నుంచి తనను తొలగించబోతున్నారనే వార్తలపై వ్యంగ్యంగా స్పందిస్తూ.. "బీఆర్ఎస్ ఎంపీల మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తోందేమో.. అందుకే కేసీఆర్, కేటీఆర్ నన్ను బర్తరఫ్ చేయాలని నిర్ణయించి ఉంటారు" అని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టామన్న కోపంతోనే ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. "భగీరథ్ కేసు కోర్టు పరిధిలో ఉంది. పోలీసులు విచారణ కోరితే నేనే నా కొడుకును అప్పగించాను. నేను ప్రజల మధ్య ఉన్నాను. కానీ సోషల్ మీడియాలో నాపై విషప్రచారం చేస్తున్నారు. ఎన్ని తప్పుడు కథనాలు ప్రచారం చేసినా ప్రజలు బీజేపీతోనే ఉంటారు"అని స్పష్టం చేశారు.


# సుదూర శత్రువుపై 'సూర్యాస్త్రం'

**300 కి.మీ. దూరంలోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిన సూర్యాస్త్ర**

**సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ వ్యవస్థ పరీక్ష విజయవంతం**

**బాలాసోర్, మే 20:**

భారత రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా, స్వదేశీ రక్షణ ఉత్పత్తి సామర్థ్యానికి సరికొత్త ఊతమిచ్చేలా మరో కీలక ముందడుగు పడింది. పుణెకు చెందిన ప్రైవేటు రక్షణ సంస్థ 'నిబే లిమిటెడ్' స్వదేశీయంగా అభివృద్ధి చేసిన 'సూర్యాస్త్ర యూనివర్సల్ రాకెట్ లాంచర్' వ్యవస్థను విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్)లో ఈ నెల 18, 19వ తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించినట్టు ఆ సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా సుదీర్ఘ దూరంలోని లక్ష్యాలను 'సూర్యాస్త్ర' అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్టు తెలిపింది. ఈ ఏడాది జనవరిలో భారత సైన్యం అత్యవసర సేకరణ కింద నిబే లిమిటెడ్‌కు కీలకమైన కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా సూర్యాస్త్ర యూనివర్సల్ రాకెట్ లాంచర్‌తోపాటు 150 కి.మీ., 300 కి.మీ. పరిధిగల రాకెట్ల అభివృద్ధి, సరఫరాను నిబే సంస్థ వేగవంతం చేసింది. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో నిర్వహించిన టెస్టుల్లో సూర్యాస్త్ర రాకెట్ వ్యవస్థలో రెండు వేరియంట్లను పరీక్షించగా అవి అత్యంత కచ్చితత్వాన్ని ప్రదర్శించాయని ఆ సంస్థ తెలిపింది. 150 కి.మీ పరిధిగల రాకెట్ 1.5 మీటర్ల సీఈపీ (సర్క్యులర్ ఎర్రర్ ప్రాబబుల్)ని, 300 కి.మీ. పరిధి గల రాకెట్ 2.0 మీటర్ల సీఈపీని నమోదు చేసినట్టు పేర్కొంది. రక్షణ రంగంలో ఉపయోగించే మందుగుండు లేదా రాకెట్ సామర్థ్యంలో 50 శాతం పడిపోయే వ్యాసార్థాన్ని కొలిచే కొలమానాన్ని సీఈపీ అంటారు. ఈ వ్యాసార్థం ఎంత తక్కువగా ఉంటే.. ఆయుధం అంత కచ్చితంగా లక్ష్యాన్ని తాకినట్టు లెక్క. 300 కి.మీ. ప్రయాణించినా రెండు మీటర్ల కంటే తక్కువ వ్యాసార్థంలో లక్ష్యాన్ని దెబ్బతీయడం ద్వారా ప్రపంచంలోని అత్యంత కచ్చితమైన సుదూర రాకెట్ వ్యవస్థల్లో సూర్యాస్త్ర ఒకటిగా నిలిచింది. దీంతో భారత సైన్యం శత్రువుల స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, దాని చుట్టుపక్కల అదనపు ఆస్తి, ప్రాణనష్టం లేకుండా లక్షిత ప్రాంతాన్ని మాత్రమే ధ్వంసం చేయడానికి అవకాశం ఉంటుంది. సాంప్రదాయ ఫీల్డ్ రాకెట్లకు, భారీ బాలిస్టిక్ క్షిపణులకు మధ్య చాలా అంతరం ఉంది. ఈ అంతరాన్ని సూర్యాస్త్ర భర్తీ చేయనుంది. దీంతో అత్యంత సరళమైన, వేగంగా ప్రతిస్పందించే, తక్కువ ఖర్చుతో కూడిన ఆయుధ వ్యవస్థ మన సాయుధ దళాలకు అందుతుంది.



**శత్రు శిబిరాలపై కచ్చితత్వంతో దాడులు..**

సూర్యాస్త్ర అనేది మొట్టమొదటి స్వదేశీ, సార్వత్రిక, యూనివర్సల్ మల్టీ క్యాలిబర్ దీర్ఘశ్రేణి రాకెట్ లాంచర్ వ్యవస్థ. భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం కోసం ఇజ్రాయెల్ సాంకేతికత సహకారంతో పుణెకు చెందిన 'నిబే లిమిటెడ్' దీన్ని అభివృద్ధి చేసింది. ఈ వ్యవస్థ 150 కి.మీ. నుంచి 300 కి.మీ. దూరంలోని లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. శత్రు భూభాగంలోని కీలక స్థావరాలు, కమాండ్ సెంటర్లు, రాడార్ కేంద్రాలపై దాడులు చేసేందుకు దీన్ని రూపొందించారు. ఒకే లాంచర్ ప్లాట్‌ఫాం నుంచి ఎలాంటి హార్డ్‌వేర్ మార్పులు చేయకుండానే వివిధ పరిమాణాలు కలిగిన రాకెట్లను ప్రయోగించగలగడం ఈ వ్యవస్థ ప్రత్యేకత.

# ప్రక్షాళనకు వేళయిందా?

**నేడు క్యాబినెట్ సహా స్వతంత్ర మంత్రులు, సహాయ మంత్రులతో ప్రధాని భేటీ**

**న్యూఢిల్లీ, మే 20**



ప్రధాని మోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. పైకి సాధారణ సమావేశం లాగే కనిపిస్తున్నా మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించనున్నారంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కొందరిని మంత్రివర్గం నుంచి తప్పిస్తారంటూ వార్తలు గుప్పుమంటున్న నేపథ్యంలో పాతికమందికి పైగా మంత్రులకు ఇదే చివరి మంత్రివర్గ సమావేశం కానుందనే మాట కూడా వినిపిస్తోంది. మోదీ ప్రభుత్వంలోని 30మంది క్యాబినెట్ మంత్రులు, 36మంది సహాయ మంత్రులు, స్వతంత్ర హోదా కలిగిన ఐదుగురు మంత్రులు.. ఇలా మొత్తంగా 72 మంది మంత్రులు మోదీ అధ్యక్షతన ఈ సమావేశంలో పాల్గొననున్నారు. మోదీ ప్రభుత్వంలోని మంత్రులంతా సమావేశం కానుండటం ఈ ఏడాది ఇదే తొలిసారి. మంత్రుల పనితీరు, ప్రవర్తన వంటివి ప్రాతిపదికగా తీసుకొని పెద్ద సంఖ్యలో మంత్రులను సాగనంపేందుకు ఏర్పాట్లు జరగుతున్నాయని సమాచారం. వివాదాలతో వార్తల్లో నిలిచిన మంత్రులకు ఊస్టింగ్ తప్పదని తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశం సందర్భంగా వివిధ మంత్రిత్వశాఖల పనితీరు, ఇటీవల కాలంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలు చర్చకురానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్ర సంక్షేమ పథకాల అమలు తీరు, సాధించిన విజయాలపై సమీక్ష చేయనున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులు, ఆ కారణంగా ఆర్థికంగా మనదేశమ్మీద పడిన ప్రభావంపై చర్చించనున్నారు. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ ప్రభావం కారణంగా దేశంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల ప్రభావం ప్రజలపై అతి తక్కువగా పడేలా ఏమేం చేయొచ్చు? అన్న విషయమ్మీద మంత్రులు, విభాగాలకు మోదీ దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాల్లో ప్రతిపాదిత సంస్కరణలపై సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. వివిధ మంత్రిత్వశాఖల పనితీరుకు సంబంధించి మంత్రులు సమావేశం సందర్భంగా ప్రత్యేకంగా ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇటీవల.. బెంగాల్, ఒడిసా, పుదుచ్చేరిలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలోనూ విశ్లేషకులు ఈ మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యమిస్తున్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**అభివృద్ధిలో ప్రతీకగా తీర్చిదిద్దుతాం -బీరంగూడ, అమీన్ పూర్ డివిజన్ల లో సుడిగాలి పర్యటన**

**త్వరలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన - పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 20 :**
అమీన్ పూర్ , బీరంగూడ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళి కాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అమీన్ పూర్ , బీరంగూడ డివిజన్ల పరిధిలోని తులసివనం కాలనీ, భ్రమరాంబిక నగర్ కాలనీ, ఏ ఆర్ బృందావన్ కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీ, అంజనాద్రి కాలనీ, టైలర్ కాలనీ, ఎన్ ఎస్ ఎల్ కాలనీ, ఎన్ బి ఆర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీలలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. నేరుగా ప్రజలు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, యూజిడీలు, విద్యుత్, తాగు నీరు తదితర అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువుగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అమీన్ పూర్ పరిధిలో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడంతో పాటు.. ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలకు సైతం అందించేందుకు ఇప్పటికే ప్రణాళికలు పూర్తయ్యాయని తెలిపారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జాలు గురికాకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య విషయంలో ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా నూతన సిబ్బందిని సైతం నియమిస్తున్నట్లు తెలిపారు. నూతన కాలనీలు ఏర్పడడంతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని.. ఇందుకు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతోపాటు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడటం తన నైజం అని.. మిగతా సమయం ప్రజల అభివృద్ధి సంక్షేమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని.. అవసరమైన నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అతి త్వరలో బీరంగూడలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నేరుగా ఎమ్మెల్యేనే స్వయంగాతమ కాలనీలకు రావడం పట్ల ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బాలరాజు, కృష్ణ, యూనుస్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ డిఈ వెంకటరమణ, జలమండలి డిజిఎం శివకుమార్, విద్యుత్ శాఖ ఏడి సంజీవ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ లోపలి రైతుల భూములను వెంటనే రెసిడెన్షియల్ జోన్లుగా మార్చాలి

**బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి - లోక్ భవన్ లో గవర్నర్‌కు వినతి పత్రం అందజేత**

**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 20 :**
ఓఆర్ఆర్ లోపలి రైతుల భూములను వెంటనే రెసిడెన్షియల్ జోన్లుగా మార్చాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి డిమాండ్ చేశారు. ఇవాళ ఈ రోజు లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా జీహెచ్ఎంసీ పరిధిలోని బీజేపీ జిల్లా అధ్యక్షుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి, నష్టపోతున్న పేద రైతులకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ జోనింగ్ వ్యవస్థ పేరుతో గత 13 సంవత్సరాలుగా పేద, అమాయక రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. హైదరాబాద్ మరియు చుట్టుపక్కల జిల్లాల్లోని 1355 రెవెన్యూ గ్రామాల్లో ఉన్న సుమారు 50 వేల మంది పేద రైతుల పాలిట ప్రస్తుత హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ ఒక శాపంగా మారిందని మండిపడ్డారు. 2013లో రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్ జోన్లలో గత 13 ఏళ్లుగా ఎలాంటి మార్పులు చేయకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు రెసిడెన్షియల్, మల్టిపుల్ యూజ్ జోన్లలో ఉంటూ వారు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకుంటుంటే.. పేద రైతుల భూములను మాత్రం 'కన్జర్వేషన్ (వ్యవసాయ) జోన్' పరిధిలో ఉంచి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిగా నిషేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమల భూములను మార్చుకోవడానికి హిల్ట్ పాలసీని తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పేద రైతుల భూములను మాత్రం 'వ్యవసాయ జోన్' లోనే ఉంచి ఎందుకు కక్ష సాధిస్తోందని ప్రశ్నించారు. ఒకటి లేదా రెండు ఎకరాలు ఉన్న చిన్నకారు రైతు కూడా తన పిల్లల భవిష్యత్తు కోసం, సొంత అవసరాల కోసం ఇల్లు కట్టుకోలేక



ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.' హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను తక్షణమే సమీక్షించి రైతులకు అనుకూలంగా జోన్లను మార్చాలి. రింగ్ రోడ్ వెలుపల ఉన్న రైతులకు తమ సౌకర్యానుసారం భూమి వినియోగ జోన్ మార్చుకునే అవకాశం కల్పిస్తూ, జోన్ మార్పిడి ప్రక్రియను సులభతరం చేయాలి. గౌడవెల్లి, ఘట్‌కేసర్, శంషాబాద్, నాగులపల్లి ప్రాంతాల్లో ఓఆర్ ఆర్ సర్వీస్ రోడ్లపై ఉన్న రైల్వే లైన్లకు వెంటనే వంతెనలు నిర్మించాలి. బీజేపీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుంది, పేద రైతుల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుంది.' అని గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటుగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాంతరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 20 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధపరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్రపరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు. ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోదాడలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ, మే 20 (మీడియా టుడే)-:**
కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు ఆధ్వర్యంలో సినీ నటుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 43వ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏపూరి సత్యరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రం వచ్చినప్పుడే కాదు సమాజంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అంటే ఎన్నో సేవా కార్యక్రమలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండలం అధ్యక్షులుబండ్ల దాసుఅనంతగిరి మండల అధ్యక్షులుభూక్యా సంతోష్ నాయక్మునగాల మండల అధ్యక్షులునవీన్మొక్క సురేష్ ఖాజా మణికంఠ యాసిన్ నశీర్ జానీ నవీన్ నాగరాజు గోపి అంజితదితరులు పాల్గొన్నారు.



## నగరంలోని జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో. సిపి గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
కరీంనగర్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూంలు, లాడ్జీలు, బస చేసే హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హోటళ్లు, జ్యువెలరీ షోరూంల నిర్వాహకులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.?బంగారు ఆభరణాల షోరూంలలో కట్టుదిట్టమైన భద్రత. జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హతగల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారు.ఎమర్జెన్సీ అలారమ్స్ ఏర్పాటు అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల ఎమర్జెన్సీ అలారమ్స్ అమర్చాలని, వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలన్నారు.హోటళ్లు ,,లాడ్జీల నిర్వాహకులకు ఆదేశాలు: హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి. వాళ్ళు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ చేసి నిజమా కాదా అని సరిచూసుకోవడం చేసుకోవాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి.సీసీ కెమెరాల పర్యవేక్షణ: అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, వాటి విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారు.నగరంలో ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించి, నగర భద్రతలో భాగస్వాములు కావాలని సిపి గౌష్ ఆలం పిలుపునిచ్చారు. భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## జ్యువెలరీ షాపుల యజమానులు, సిబ్బంది కచ్చితంగా భద్రతా నియమాలు పాటించాలి

**పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
సిద్దిపేట పట్టణంలోని జ్యువెలరీ షాపుల యజమానులు,వాటి వ్యాపార సంస్థల సిబ్బందితో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, జ్యువెలరీ షాపుల్లో తీసుకోవాల్సిన ముందస్తు భద్రతా చర్యలపై సిపి పలు కీలక సూచనలు చేశారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2013' పై అందరికీ అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపార సంస్థ చట్టం ప్రకారం భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపి రష్మి పెరుమాళ్ చేసిన ముఖ్య సూచనలు:జ్యువెలరీ షాపుల ప్రధాన రహదారి,ఎంట్రన్స్ ప్రవేశ ద్వారం,ఎగ్జిట్ ద్వారం స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. ఈ కెమెరాల రికార్డింగ్ కనీసం 60 రోజుల బ్యాకప్ కలిగి ఉండాలి.డివిఆర్ భద్రత: సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ సెటప్ బయటి వ్యక్తులకు కనిపించేలా కాకుండా,అత్యంత సురక్షితమైన రహస్య ప్రదేశంలో ఉంచాలి.ప్రతి జ్యువెలరీ షాప్ ముందు తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి. ఈ సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ట్రైనీ ఐపిఎస్ అధికారి ఆయేషా ఫాతిమా,అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, సిద్దిపేట పట్టణ జ్యువెలరీ యాజమాన్యం, షాపుల యజమానులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కపిల్ విద్యా వారధి స్కాలర్షిప్ పరీక్ష కు 19 జిల్లాల నుండి 595 మంది విద్యార్థులు హాజరు.



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
కరీంనగర్‌లో కపిల్ విద్యా భారతి గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్న స్కాలర్షిప్ అర్హత పరీక్ష 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో 520 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం నందు ఈ పరీక్ష నిర్వహించారు.సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు బల్మూరి కరుణాకర్ రావు, అప్పిడి రాజారెడ్డి మాట్లాడుతూ. ఈ పరీక్షలో తెలంగాణలోని 19 జిల్లాల విద్యార్థులకు జరిగిన ఈ పరీక్షలో 595 మంది విద్యార్థులు హాజం`య్యారని, ఎంపికైన విద్యార్థులకు కపిల్ విద్యావారధి వారు విద్యార్థులు కోరుకున్న రంగంలో స్థిరపడే వరకు ఉచితంగా భోజనం వసతి మరియు కాలేజీల ఫీజులు భరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వాహకులు సంగోజు సత్యనారాయణ చారి, నంది శ్రీనివాస్, కూర రమేశ్, గీకురు శ్రీనివాస్, శిశుమందిర్ కార్యదర్శి కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, శ్రీరామోజు సుభాష్, వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మీ స్పందనే ... ఓ ప్రాణం..!

-వెంటిలేటర్‌పై కేశవపట్నం వాసి శ్రీనివాస్
-రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు
-హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స
-పరిస్థితి విషమం.. రోజుకు లక్షల్లో ఖర్చు
-దాతల సాయం కోసం పేద కుటుంబం ఎదురుచూపు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ యువకుడిపై విధి కన్నెర్రజేసింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. చికిత్స ఖర్చులు లక్షల్లో పెరుగుతుండగా, ఆ కుటుంబం చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహాయం కోసం వేడుకుంటోంది. వివరాల్లోకి వెళితే..కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ (భార్య సుప్రియ) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఐదేళ్ల కుమార్తె, 9 నెలల కుమారుడు ఉన్నారు. ఈ నెల 13న విధులు ముగించుకుని రాత్రి బైక్‌పై ఇంటికి వస్తున్న సమయంలో శంకరపట్నం మండలం ఎరడపల్లి -- తాడికల్ మార్గంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పలు కనిపించక బైక్ అదుపు తప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించినప్పటికీ మరుసటి రోజు పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.
అక్కడి వైద్యులు చిన్న మెదడుకు సంబంధించిన నరాలు దెబ్బతిన్నాయని, పరిస్థితి అత్యంత సీరియస్‌గా ఉందని తెలిపారు. ప్రస్తుతం కదలికలు లేక వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో శ్రీనివాస్ తల్లిదండ్రులు గౌరవ్వ -- మధునయ్య, భార్య సుప్రియ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చికిత్సకు రోజురోజుకు ఖర్చు పెరుగుతుండటంతో ఆ కుటుంబం దాతల సహాయం కోసం ఆశగా ఎదురు చూస్తోంది. శ్రీనివాస్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ద్వారా అతడి ప్రాణాన్ని నిలబెట్టాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సాయం అందించాల్సిన ఖాతా వివరాలు:ఛీఎవ: Porandla SupriyaA/c No. 62324674552×FSC Code - SBIN0020136 Branch: Jammikunta ఫోన్ పే , గూగుల్ పే .: 9000747938

# నాసిరకంగా బిటి రోడ్డు నిర్మాణం

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : అక్షర మహిళా మండలి.**



**మణుగూరు,మే19( మీడియా టుడే):**
మణుగూరు, రాజీవ్ గాంధీ నగర్‌లో ఇటీవల నిర్మించిన బిటి రోడ్డు నాసిరకంగా ఉందని అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సభ్యులతో కలిసి రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణం అత్యంత నిర్లక్ష్యంగా జరిగిందని, చూస్తే పేపర్‌లా పలుచగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారని తెలిపారు. ఇంత దారుణమైన పనితీరు ఎప్పుడూ చూడలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారని, కాంట్రాక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నాణ్యతతో రోడ్లు నిర్మించాలని సూచించినప్పటికీ, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. రాజీవ్ గాంధీ నగర్‌లో నిర్మించిన ఈ బిటి రోడ్డును పూర్తిగా తొలగించి, నాణ్యతతో మళ్లీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం శైలజ, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష



**పెద్దపల్లి, మే 20 (మీడియా టుడే ప్రతినిధి )**
రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సింగరేణి, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇతర ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, తాగునీటి సరఫరా వ్యవస్థ, రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు మరియు ప్రజలకు అవసరమైన ఇతర ప్రాథమిక వసతులపై అధికారులతో ఎమ్మెల్యే విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి, సౌకర్యాలు, పరిపాలనలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.-

# ఎస్సీ గ్రూప్-1 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-బేడ బుడగ జంగం జన సంఘం వినతి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
తెలంగాణలో ఎస్సీ గ్రూప్-1 పరిధిలోని 15 ఉప కులాల ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం రూ. 5 వేల కోట్ల నిధితో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించింది. హైదరాబాదులో ఆత్మగౌరవ భవనం నిర్మించాలివివిధ పనుల నిమిత్తం రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ వచ్చే నిరుపేద కులబాంధవులకు బస చేయడానికి వసతి లేక రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో నానా అవస్థలు పడుతున్నారని సిరిపాటి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఇబ్బందులను దూరం చేసేందుకు హైదరాబాద్‌లో 1500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, ప్రభుత్వ ఖర్చుతోనే 'బేడ బుడగ జంగాల ఆత్మగౌరవ భవనం' నిర్మించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే రాష్ట్రంలో కుల గణన, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి**
వర్గీకరణ జరిగి ఏడాది గడుస్తున్నా గ్రూప్-1 కులాలకు ఆశించిన గుర్తింపు లభించలేదని వేణు పేర్కొన్నారు. గ్రూప్-1 పరిధిలోని 15 కులాల జనాభా దాదాపు 10 లక్షలు ఉండగా, అందులో ఒక్క బేడ బుడగ జంగాల జనాభానే 2 లక్షలకు పైగా ఉందన్నారు. అందువల్ల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, అత్యధిక జనాభా కలిగిన బేడ బుడగ జంగం వర్గానికి చైర్మన్ పదవి కేటాయించాలని, రాబోయే నామినేటెడ్ పదవుల్లోనూ ఈ కులాలకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వం సానుకూల హామీ**
జన సంఘం విజ్ఞప్తులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎస్సీ గ్రూప్-1 లోని అత్యంత వెనుకబడిన కులాల సమస్యలను, ఆత్మగౌరవ భవన ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దేవుని కుమార్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20**
ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంపు, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం, తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి, ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం, దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా యువతకు శుభవార్త

**ఉచిత ఏఐ (AI) లైఫ్ స్కిల్స్ శిక్షణ - బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :** సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం బీసీ స్టడీ సర్కిల్ సరికొత్త అవకాశాన్ని కల్పిస్తోంది. ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించేందుకు, భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందేందుకు వీలుగా 'ఏఐ (ూ×) లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్'ను నిర్వహించనుంది. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం జూన్ 1 నుంచి జూన్ 4, 2026 వరకు కొనసాగుతుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల. వెంకటస్వామి తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బిటెక్, నర్సింగ్, పాలిటెక్నిక్ వరకు ఏ విభాగంలో ఉత్తీర్ణులైన వారైనా ఈ శిక్షణకు అర్హులు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సిరిసిల్లలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 08723 223004 ఈ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు

# తంగళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

**సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
తంగళ్ళ పల్లి మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు రూరల్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు .ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఒంగోలు జిల్లా,పోర్నిపాడు మండలం మ్యాదరమెట్ల గ్రామానికి చెందిన చైతన్య మణికంఠ, తండ్రి ఆంజనేయులు వయసు 21 సం..లు అనే వ్యక్తి ప్రస్తుతం వేములవాడలో,తేలుకుంట ఇంద్రనగర్ గ్రామం (అగ్రహారం) లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. చైతన్య మణికంఠ కూలి పని వచ్చే డబ్బులు తన యొక్క జల్సాలకు సరిపోకపోవడంతో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. గతంలో కూడా బోయినపల్లి , జమ్మికుంట ఏరియాలలో దేవాలయాల్లో దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలు జీవితం కూడా గడిపాడు. అయినా కూడ చైతన్య మణికంఠ లో ఎలాంటి మార్పు రాకుండా మళ్ళీ దొంగతనం చేయాలని నిర్ణయనిచుకొని తన దగ్గరి బంధువులైన బోదాసు యాదగిరి, తండ్రి రాములు గ్రామం బస్వాపూర్ మండలం కొహెడ, కొమిరె శ్రీను ,తండ్రి వెంకటయ్య, గ్రామం బద్ది పడగ,మండలం నంగునూరు, వారితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తేదీ:-21-01-2026 రోజున మధ్యాహ్నం సమయంలో ముగ్గురు ద్విచక్ర వాహనంపై తంగళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఊరిలో ఏదైనా దొంగతనం చేయడానికి రెక్కీ చేయగా, గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం చూసి గుడిలో దొంగతనం చేయాలని ముగ్గురు నిర్ణయించుకుని,మరుసటి రోజున తెల్లవారుజామున ముగ్గురు గుడిపైకి వెళ్లి గుడి పక్కన ఉన్న యాగశాల యొక్క తలుపు తాళం బండరాయితో పగలగొట్టి అందులో ఉన్న పంచలోహ గరుడ వాహనాన్ని తీసుకొని బైకుపై వెళ్ళినారు. ఆలయ పూజారి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా తంగళ్ళపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,తేదీ: 19-05-2026 రోజున మధ్యాహ్నం ఎస్ఐ ఉపేంద్ర చారి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్తుండగా పాత నేరస్థుడు కావడంతో అనుమానం వచ్చి విచారించగా,తాను మరో ఇద్దరితో కలసి దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనం సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని,పరారీలో ఉన్న మిగితా ఇద్దరు నిందుతులను త్వరలో పట్టుకుంటమని రిమాండ్ చేస్తామని సి.ఐ తెలిపారు. నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్.ఐ ఉపేంద్ర చారి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ సంపత్, శ్రావణ్ లను సి.ఐ అభినందించారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌కు రాజకీయ పార్టీల సహకారం అవసరం

**కలెక్టర్ అంకిత్ - బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలని సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే20(మీడియా టుడే):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. బీఎల్‌వోలు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమానికి రాజకీయ పార్టీల సహకారం అవసరమని తెలిపారు. జూన్ నెల నుంచి బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేపట్టి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని, ప్రతి ఓటరు ఇంటిని కనీసం ఒక్కసారి సందర్శించి అవసరమైతే మూడు సార్లు వరకు వెళ్లి ఫారాలు సేకరిస్తారని వివరించారు.ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియ జూన్ 26 నుంచి ప్రారంభమై జూలై 24 నాటికి పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని చెప్పారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు.ఓటర్లు తమ వివరాలను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ లేదా ఈసీఐ ఓటర్స్ పోర్టల్ ద్వారా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఆధార్ నంబర్ సమర్పణ పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ఫారం--6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు.సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం

**బక్రీద్ సందర్భంగా అనుమతించిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలి**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : రానున్న బక్రీద్ పండు గను శాంతి యుత ంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ. .శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు.అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా,మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్ ,మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

# చరిత్ర ఆనవాళ్లుకు ప్రసిద్ధి మెదక్ పర్యాటక ప్రాంతాలు : కలెక్టర్

**మెదక్ జిల్లా సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది?**

**భావితరాలకు అందించేలా జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను డాక్యుమెంటరీ తయారీ**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" సందర్భంగా హెరిటేజ్ వాక్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, అదనపు కలెక్టర్ నగేష్,చరిత్రకు ఆనవాళ్లు మెదక్ పర్యాటక ప్రాంతాలని . భావితరాలకు మెదక్ చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాల ఉనికి అందించేలా డాక్యుమెంటరీ తయారీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" సందర్భంగా హెరిటేజ్ వాక్ లో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ,మెదక్ ఆర్డీవో రమాదేవి, మత్స్యశాఖ అధికారి మల్లేశం యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,డిపిఓ యాదయ్య, ఇరిగేషన్ ఈ .ఈ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువత, క్రీడాకారులు, మున్సిపల్ సిబ్బంది తో కలిసి కలెక్టర్ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారుఈ సందర్భంగా ముందుగా వెస్లీ పాఠశాలను, మెదక్ చర్చిని, గుల్షన్ క్లబ్ అనంతరం మెదక్ పోర్ట్ సందర్శించి హెరిటేజ్ వాక్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాల. ఉనికి. భావితరాలకు అందించేలా జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలనుడాక్యుమెంటరీ తయారీ చేస్తున్నట్లు వివరించారు. మెదక్ చర్చ్,గోల్ బంగ్లా. బారాకమాన్, మెదక్ ఖిల్లా ఆ ప్రాంతాల సందర్శించి చరిత్రను తెలుసుకోవడం జరిగిందన్నారు. మెదక్ ఖిల్లా అనేది చారిత్రాత్మక పర్యాటక ప్రాంతంగా పర్యాటకులను ఆకర్షిస్తుం దన్నారు మెదక్ పట్టణానికి అత్యంత దగ్గరగా ఉంటుందని పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు హెరిటేజ్ వాక్ లో భాగంగా జిల్లా అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందన్నారు.మెదక్ పోర్ట్ ప్రాంతంలో



మరమ్మత్తులకు అవకాశం ఉన్నందున ఈనెల 22 రోజున హెరిటేజ్ ప్రాంతాలను హైలెట్ చేయడంలో భాగంగా మరమ్మత్తులు నిర్వహించి శానిటేషన్ డ్రైవ్, లైటింగ్ ఏర్పాటుచేసి యువతను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యత భావితరాలకు అందించే విధంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు అన్ని హెరిటేజ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ జిల్లా పంచాయతీ శాఖ సమన్వయంతో ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో ఉన్న ఆ ప్రాంతాలలు చరిత్ర పుటల్లోకి ఎక్కిన పర్యాటక ప్రాంతాలైన , బురుజులు, చారిత్రాత్మక దేవాలయాలు, డాక్యుమెంటరీ తయారు చేసి హెరిటేజ్ పుస్తక రూపంలో భద్రపరుస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు రిహాబిటేషన్ సౌకర్యం కల్పించడానికి సిఎస్ఆర్ ఫండ్స్ స్టేట్ లెవెల్ నిధులను దరఖాస్తు చేయిస్తామన్నారు.భావితరాలకు మెదక్ చరిత్ర పుటల ఉనికి తెలియ జే యాలన్నది దీని యొక్క ముఖ్య ఉద్దేశం గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, యువత, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు కొండంత భరోసా

**ట్రై సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి, మే 20(మీడియా టుడే ప్రతినిధి)**

గోదావరిఖని: రామ గుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 20 మంది లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వారి స్వావలంబనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగుతాయి



**రాయికల్-మీడియా టుడే-మే 20:**

అమృత్ 2.0 పైపులైను..ట్యాంకు నిర్మాణంతో రాయికల్ పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగుతాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా 15కోట్ల 20 లక్షలతో మంచి నీటి సరఫరా పనులకు...3కోట్ల14 లక్షలతో రాయికల్ పెద్ద చెరువు పునరుద్ధరణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల డబ్బు ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే నిజమైన ప్రజాప్రతినిధుల పని అని అన్నారు. 16లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణంతో రాయికల్ పట్టణ దాదాపు 20వేల మంది ప్రజల తాగునీటి ఇబ్బంది తీరుతుందని...గతంలో తొంబరావుపెట వద్ద తూము పెట్టడం వల్ల రాయికల్ చెర్లకొండాపూర్ నుండి బోర్నపల్లి వరకు వేసవిలో నీటి కరువు తీరిందని...పట్టణంలో నీటి పైపులైన్ వేసినప్పుడు అనేక సమస్యలు తలెత్తుతాయని వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కమిషనర్ మనోహర్ గౌడ్, ఎంపీడీవో చిరంజీవి, తహశీల్దార్ ఎమ్మార్వో నాగార్జున, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, రాకేష్ నాయక్, లతిక అనిల్, శ్రీధర్, చిన్న ధర్మపురి, మానస భూమేష్, బత్తిని మహేశ్వరి నాగరాజు, నాయకులు మోర హనుమాన్లు, గండ్ర రమాదేవి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు పడిగేల రవీందర్ రెడ్డి, మహేందర్ బాబు, జక్కుల స్వామి, భీమయ్య, బొద్దుల శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-మే 20:**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన హనుమాన్ దేవాలయ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా సామల్ల మహేష్, కోశాధికారిగా జవ్వాజీ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా పాలెపు దశ కుమార్, సలహాదారులుగా కొల్లూరి వేణు, కొడిమ్యాల లింగమూర్తి, దండ వేణి గంగారాజం, కంటే నాగభూషణ్, నేతుల సోమయ్య, బొమ్మన ముత్తయ్య, గుండా ఆనంద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి దేవాలయ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, జిల్లా ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఉపసర్పంచ్ సాయి రెడ్డి, గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ బూత్ కు ఒక బూత్ లెవెల్ ఏజెంట్‌ను నియమించాలి

**అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్**

**మానకొండూర్ మీడియా టుడే న్యూస్ మే 20.**

మానకొండూర్ నియోజకవర్గ తహశీల్దార్లకు పొలిటికల్ పార్టీస్ లీడర్స్ కి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), కరీంనగర్ గారి తో మానకొండూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఇట్టి విషయమై ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ 90శాతం పెంచాలని కోరరు . ప్రతి పోలింగ్ బూత్ కు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ను నియమించాలని తెలిపినారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో మరణించిన ఓటర్లు, డబుల్ ఓటర్లు, మరియు మార్చబడిన ఓటర్లను గుర్తించి వాటిని తొలగించగలరని ఆదేశించినారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ షెడ్యూల్ కార్యకలాపాలు వివరించినారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ తహసీల్దార్లు, .విజయ్ కుమార్ కనుకయ్య, సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ సురేష్.ఆయా నాయకులు కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవీంద్రచారీ, బీజేపీ కంది రాజిరెడ్డి,బి ర్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ సిపిఎం ఎస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల చెంతకు మెరుగైన వైద్యం

**రాయికల్-మీడియా టుడే-మే 20:**



పల్లె దవాఖానాతో ప్రజల చెంతకు మెరుగైన వైద్యం చేరిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్ర మంలో భాగంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో ప్రమాదవశాత్తూ దగ్దం అయిన ఈత వనాన్ని పరిశీలించి, కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని...సంబంధిత అధికారులకు ఫోన్ చేసి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, డిఎంఎచ్ఓ సుజాత, తహశీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, సర్పంచ్ నిరటి శ్రీనివాస్, మోర హనుమండ్లు, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సాయి రెడ్డి, సామల్ల వేణు, జలంధర్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, జవ్వాజి నర్సయ్య గౌడ్, సాయ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అరవింద్ గౌడ్, శేఖర్ రెడ్డి, ముకీద్, తిరుపతి గౌడ్, బెజ్జంకి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాయాలి కేసీఆర్‌ను సీఎం చేయాలి

**-మాజీ ఎంపీ నామ నాగేశ్వరావు - పార్టీ సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పని చేయాలి**

**యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ రావాలి...కాంగ్రెస్ పోవాలి అంటున్నారు**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కార్యకర్తలు, నాయకులే బలగమని అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖమ్మంలోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఖమ్మం, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని కొనియాడారు. మరల చరిత్ర తిరగరాసి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. లక్షలాది మంది కార్యకర్తల బలం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంతమన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో తాను తొలి ఓటు వేశానని, ఆ సందర్భానికి కేసీఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉద్యమకారులు, కార్యకర్తలు, నాయకులు పార్టీకి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జిల్లాలో 10కు 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవడం అవసరమని, అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యవంతం చేయాలని, మండల ఇంచార్జ్‌లకు భవిష్యత్‌లో పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పదవులు లేకపోయినా సేవలందిస్తున్న వారికి పార్టీ తగిన గుర్తింపు, అవకాశాలు కలిపిస్తుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, దిండిగల రాజేందర్, ఖమర్, మంజుల, గిరిబాబు, మండల, పట్టణ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# అధికమాసంలో దైవారాధన చాలా శ్రేష్టం

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్ మే 20(మీడియా టు డే )**
అధికమాసానికి విశిష్టత ఉందని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహా విష్ణువుకు ఇది ప్రత్యేకమైన నెల కాబట్టి దీనికి పురుషోత్తమ మాసం అని కూడా అంటామన్నారు. ఈ మాసంలో చేపట్టే దైవ కార్యాలకు అధికమైనపుణ్య ఫలాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. అధికమాసంలో ఎవరైతే పుణ్య నదీ స్నానాలు జప హోమాలు దానాలు ఆచరిస్తారో వారికి సాధారణ మాసాల కన్నా అనేక రెట్ల ఫలితాలు లభిస్తాయన్నారు. అధికమాసంలో దైవారాధనలు, పితృఆరాధన పూజలు దానధర్మాల వల్ల విశేషమైన పలితాలు లభిస్తాయన్నారు.

# మీడియా టుడే కథనానికి స్పందన...

**-పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే..**



**జగిత్యాల-మీడియా టుడే-మే 20:**
అభివృద్ధి పనుల పేరుతో ప్రజాధనం నిలువు దోపిడీ సోమవారం రోజున ప్రచురించిన కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టణంలో 42 వార్డులో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.. నాణ్యతతో పనులు చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని,వార్తాపత్రికలలో కథనాలు వచ్చే వరకు అధికారులు అభివృద్ధి పనులపై నిర్లక్ష్య ధోరణితో ఉండరాదని అధికారులను ఆదేశించారు..ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, డి ఈ ఆనంద్, ఎ. ఈ అనిల్ తదితరులు ఉన్నారు..

# మరో నాలుగు మిల్లులు బ్లాక్ లిస్ట్

**కలెక్టర్ ప్రతిమా సింగ్ - కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో పాల్గొనకుండా మిల్లర్ల అలసత్వం పై కలెక్టర్ చర్యలు**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20
కుల్చారం మండలం మెదక్ జిల్లా. లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ కోనాపూర్, వేణుగోపాల స్వామి బిన్నీ మోడరన్ రైస్ మిల్ శివపల్లి, ఎంఎస్ శ్రీ శ్రీనివాస మోడరన్ బిన్నీ రైస్ మిల్, గోమరమ్ గోమారం, శ్రీ మాతా ట్రేడింగ్ కో, దొంతి. శివార్‌మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ధాన్యం సేకరణ మరియు కస్టమ్ మిల్లింగ్ (CMR) లో అలసత్వం వహించినందుకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మరో నాలుగు రైస్ మిల్లులను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చారు. ప్రభుత్వానికి కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకోని మిల్లులపై ఈ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెటింగ్ సీజన్ 2025-26 (యాసంగి) సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని రైస్ మిల్లర్లు పీపీసీల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొని కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు ఆదేశాలు జారీ చేయబడ్డాయని మిల్లింగ్ ఆపరేషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని పలుమార్లు వెల్లడించిన మిల్లర్లు ఆ మాటలు పెడచెవిని పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని దృష్టిలో పెట్టుకుని కుల్చారం మండలం మెదక్ జిల్లా. లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ కోనాపూర్,వేణుగోపాల స్వామి బిన్నీ మోడరన్ రైస్ మిల్ శివపల్లి, ఎంఎస్ శ్రీ శ్రీనివాస మోడరన్ బిన్నీ రైస్ మిల్, గోమరమ్ గోమారం, శ్రీ మాతా ట్రేడింగ్ కో, దొంతి. శివార్వారు పీపీసీల నుండి కేటాయించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం గమనించబడినది. దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో, సంబంధిత జి.ఓ నిబంధనల ప్రకారం పై రైస్ మిల్లులను పాడి ప్రొక్యూర్‌మెంట్ మరియు కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్ నుండి తక్షణ ప్రభావంతో బ్లాక్ / బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగినది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా రైస్ మిల్లులకు ఎటువంటి ధాన్యం కేటాయింపు చేయబడవని వెల్లడించారు.

# ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్‌పై సమీక్ష

**ఇంటింటి సర్వేతో సమగ్ర ఓటర్ జాబితా సిద్ధం**

**-ఐటిడీఏ పీఓ రాహుల్.**



**మణుగూరు ,మే20( మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ ప్రజాప్రతినిధులు బీఎల్‌వోలకు సహకరించాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి, పినపాక నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి బి. రాహుల్ సూచించారు. బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని 245 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఓటర్ సవరణ, మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, ఈనెల 15 నుంచి 22 వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతోందని, 24వ తేదీ నుంచి బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టనున్నందున ప్రతి రాజకీయ పార్టీ తమ తరపున బీఎల్ఏలను నియమించి సహకరించాలని సూచించారు. ఓటర్లకు బీఎల్‌వో, బీఎల్ఏ వివరాలు, పోలీస్ స్టేషన్ సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, బదిలీ ఓటర్ల వివరాల పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. జూన్ 24 నుంచి జూలై 25 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి సమగ్ర ఓటర్ జాబితా రూపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్ఐలు అనూష, రమేష్, గోపి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నా శవంపై కాషాయ జెండా కప్పాల్సిందే అదే నా చివరి కోరిక

**-ఫాల్తుగాళ్లు చేసే ప్రచారాన్ని పట్టించుకోను -కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉరిశిక్ష వేసే ముందు మీ చివరి కోరిక ఏమిటని అడిగితే, బీజేపీలో కమిట్ మెంట్ తో పనిచేసే ఏ కార్యకర్తను అడిగినా చెప్పేది ఒక్కటే , నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు. నాది కూడా అదే చివరి కోరిక . అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కొత్త పార్టీ పెడుతున్నారంటూ కొందరు ఫాల్తుగాళ్లు ప్రచారం చేస్తున్నారని, అట్లాంటి వాటికి స్పందించాల్సిన అవసరమే లేదని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేశారు. బండి సంజయ్ వస్తున్నారని సమాచారం అందుకున్న కార్యకర్తలు భారీ ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. బీజేపీ జిందాబాద్, మోదీ జిందాబాద్, బండి సంజయ్ జిందాబాద్, రామచంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సంజయ్ ఆప్ సంఘర్ష్ కరో హమ్ తుమ్హారే సాథ్ హై అంటూ నినదించారు. అనంతరం బండి సంజయ్ ను కలిసి సంఘీభావం ప్రకటిస్తూ పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. దాదాపు 2 గంటలపాటు పార్టీ కార్యకర్తలతో గడిపిన బండి సంజయ్ అనంతరం బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ సీనియర్ నేతలు డాక్టర్ మనోహర్ రెడ్డి, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తదితరులతో కలిసి మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు... ముఖ్యాంశాలు:

**మీరు కొత్త పార్టీ పెట్టబోతున్నారని కూడా వార్తలొస్తున్నాయి కదా,**

బండి సంజయ్ అంటే ఏమిటో మీకు తెలుసు.రాష్ట్ర ప్రజలకు తెలుసు. కార్యకర్తలందరికీ తెలుసు.ఫాల్తుగాళ్లు చేసే ప్రచారానికి స్పందించాల్సిన అవసరమే లేదు. బీజేపీ అంతర్గత శిక్షణా శిబిరాల్లో ఎంతో మంది కార్యకర్తలను తయారు చేసిన వ్యక్తులం మేం.ఎవరికైనా ఉరి తీయబోయే ముందు చివరి కోరిక అడుగుతారు.బీజేపీలో కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలను ఇదే విషయాన్ని అడిగితే చెప్పేది ఒక్కటే నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు నాది అదే చివరి కోరిక కూడా,మిమ్ముల్ని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయబోతున్నారని కొన్ని టీవీలు, డిజిటల్ మీడియాలో వార్తలొస్తున్నాయికదా,తెలంగాణలో బీఆర్ఎస్ కు 17 ఎంపీ సీట్లున్నాయి కదా? ఆయన భాగస్వామ్యంతోనే కేంద్రంలోని ఎన్డీఏ నడుస్తోంది కదా,బహుశా నన్ను బర్త్ రఫ్ చేయాలనే నిర్ణయం కేసీఆర్, ఆయన కొడుకే తీసుకున్నట్లున్నారు.ఇంకా ఏమేం చేయబోతున్నారే వాళ్లనే అడగండి కేసీఆర్, కేటీఆర్ లను ఎద్దేవా చేస్తూ వేసిన సెటైర్..ఎమ్ముల్ని త్వరలోనే అరెస్ట్ చేయబోతున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి కదా?కేసీఆర్ కొడుకు విసిరే చిల్లర మెతుకులకు ఆశపడి ఒకట్రెండు ఛానళ్లు ఇట్లాంటి కథలను ప్రసారం చేస్తున్నాయి. అది చూసి కేసీఆర్ కొడుకు రాక్షసానందం పొందుతున్నడు.వాళ్ల ద్రుష్టితో చూస్తే నన్ను అరెస్ట్ చేయాల్సిందేమో. ఎందుకంటే,10 ఏళ్ల బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టినం కదా? పదేళ్ల కేసీఆర్ కుటుంబ అవినీతి అరాచక పాలనను బొందపెట్టినం కదా, అధికారం పోయిందనే కోపం వాళ్లకుంటది కదా, అందుకే నన్ను అరెస్ట్ చేయించాలని చూస్తున్నరేమో.బండి భగీరథ్ విషయంలో మీరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరెస్ట్ కాకుండా జాప్యం చేశారనే ఆరోపణలున్నాయి కదా?కోర్టు పరిధిలో ఉంది.కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి. కన్న కొడుకును ఒక తండ్రి నేరుగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా, కానీ నేను విచారణ జరపాలని పోలీసులు కోరితే..నేనే మా అబ్బాయిని పోలీసు విచారణ కోసం అప్పగించా. నేను ప్రజల మధ్య ఉన్నాను కాబట్టే, ప్రజలు బీజేపీతో ఉన్నారు కాబట్టే నన్ను,నా పార్టీని బదనాం చేసేందుకు కేసీఆర్ కొడుకు సోషల్ మీడియాలో ఫేక్ మీడియా ఫ్యాక్టరీ ద్వారా నాపైన ఇట్లాంటి విష ప్రచారం చేయిస్తున్నాడు. ఎన్ని వండి వార్చినా జనం బీజేపీతోనే ఉన్నారు. ఫేక్ వార్తలను,ఫేక్ స్టోరీలను చూసి జనం నవ్వుకుంటున్నారు.

# అర్హులైన గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**బి ఆర్ ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ డిమాండ్.**



**మీడియా టుడే గరిడేపల్లి మే 20:**
గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గిరిజన తండాలలో అర్హులైన పేద గిరిజనులను గుర్తించి గిరిజనులందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అయిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాల యపనం చేస్తున్నారని మండలంలో పేద గిరిజనులను గుర్తించి తక్షణమే అన్ని తండా లలో ప్రతి తండాకి 300 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గిరిజనులకు న్యాయం చేయాలని వారు అన్నారు ఎటువంటి రాజకీయ విభేదాలు లేకుండా అర్హులను గుర్తించి ఇండ్లు కేటాయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులుగిరిజన నాయకులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగు పై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన సదస్సులు



**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే20**
చింతలమానేపల్లి మండలం లోని కర్జవెల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌదరి నారాయణ అధ్యక్షత తో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ అమీర్ భాషా,డాక్టర్ అర్చన కరుణీ లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ, తెగుళ్ల నివారణ, సేంద్రియ వ్యవసాయం, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ మండల అధికారులు కార్తీక్,సంపూర్ణ రైతులకు రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాల వినియోగం, ఎరువుల సమతుల్య వినియోగం , పంటల నిర్వహణపై పలు సూచనలు అందించారు.రైతులు తమ సమస్యలను శాస్త్రవేత్తలు , అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు తగిన సలహాలు మరియు పరిష్కార మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్కొండ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత



మీడియా టుడే ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా మే 20 :
నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 60 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో తూకాలు అయ్యాక మ్యాచరు వచ్చి కుప్పలన్నీ ఎక్కడకక్కడే ఉండిపోవడం జరిగింది. ఇదే కాకుండా ఒక క్వింటాల్కు అడిషనల్ గా 8 నుంచి 12 కిలోలు తరుగు తీస్తూనారు. ఇప్పటికీ గని బ్యాగులు లేక లారీలు లేక హమాలీలు లేక రైతులందరూ ఎక్కడికక్కడ సతమతమవు తున్నారు. ఈ ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరుగు లేకుండా తూకాలు వేస్తున్నామని జోకిన వెంటనే రైస్ మిల్ కు పంపిస్తున్నామని చెప్పడం సిగ్గుచేటని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు విమర్శించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వేణు వెంటనే లారీలని గని బ్యాగులను హమాలీని తెప్పించి తూకాలు వేసి తరుగు లేకుండా పంపించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నర్సయ్య, కిసాన్ మోర్చా నాయకులు చిన్నయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్పీ రోహిత్ రాజు

### పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ.



పాల్వంచ,మే20( మీడియా టుడే):
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ శనివారం పాల్వంచ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసిన అనంతరం అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు వేగంగా న్యాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్ కేసుల పరిష్కారంపై సూచనలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎస్పీ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్, ఎస్సైలు టి. నాగరాజు, జి. విజయ ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్స్ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్



ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే20
చింతలమానేపల్లి మండలంలోని కర్జవెల్లి గ్రామ ంలో ఎండ తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సర్పంచ్ చౌదరి నారాయణ బుధవారం కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓ ఆర్ స్ ప్యాకెట్లతో పాటు ప్యారాసిటమల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌదరి నారాయణ మాట్లాడుతూ. ..పనులు నాణ్యతగా తో పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ, కూలీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, కూలీల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సంపూర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ చౌదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు,జీవన నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రామ్మోహన్

ములుగు జిల్లా మే20(మీడియా టుడే)
కృత్రిమ మేధ, జీవన నైపుణ్యాలపై నాలుగు రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సాంకేతికతలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న 'మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్' అనే సంస్థతో కలిసి జూన్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ ఆపై చదువుతో పాటు 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే సాధారణ సాంకేతిక కాలం ఇప్పుడు ప్రత్యేకంగా కృత్రిమ మెదస్సు కాలంగా మారుతున్నదని, ప్రతి ఒక్కరి జీవితంలో కృత్రిమ మేధ ముఖ్య పాత్ర పోషిస్తున్నదని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు హనుమకొండ లష్కర్ బజారులోని బి.సి. స్టడీ సర్కిల్ లో ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత పత్రాలు, ఫోటోలు తీసుకురావాలని, మరిన్ని వివరాలకు 0870-2571192 నెంబరును సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

### 45 రోజుల్లో రైతు భరోసా అంటూ హామీ ఇచ్చిన

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది

### 50 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో రైతు భరోసా చెల్లింపులు లేవు

### కేసీఆర్ హయాంలో రైతులకు గౌరవం, భరోసా ఉండేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు

### బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న





ములుగు జిల్లా మే20(మీడియా టుడే)
ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర స్థాయిలో విమర్శించారు. 45 రోజుల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, నేటికీ 50 రోజులు గడిచినా పూర్తి స్థాయిలో రైతులకు డబ్బులు అందలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం రెండు ఎకరాల వరకే రైతు భరోసా చెల్లించి, మిగతా రైతులను నిరాశలోకి నెట్టిందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న ఈ సమయంలో ప్రభుత్వం సరైన సమయంలో పెట్టుబడి సాయం అందించకపోవడం రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జంపన్న ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రైతులు, వ్యవసాయం గుర్తుకు వస్తాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారని గుర్తు చేశారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి సీజన్‌కు ముందుగానే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని అన్నారు. ఈరోజు గ్రామాల్లో రైతులు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటూ, అప్పటి పరిస్థితులు బాగుండేవని చర్చించుకుంటున్నారని జంపన్న పేర్కొన్నారు. రైతులను ఆదుకున్న నాయకుడు కేసీఆర్ అని రైతులు ఇప్పటికీ భావిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తోందని ఆరోపించిన ఆయన, వెంటనే రైతు భరోసా నిధులను రైతులందరికీ పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్చుకోవాలని, లేకపోతే రైతాంగం తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం"

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే20(మీడియా టుడే):-
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంగా మారాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపులో బుధవారం గ్రామీణ మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగా, పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పెళ్లి ఖర్చుల భారం తగ్గి, ఆడబిడ్డల భవిష్యత్తుకు




భరోసా కలుగుతోందన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు సిద్దప్ప, రాజు గౌడ్, రఘు నాయక్, నర్సింహులు, రంగయ్య నాయక్, నాయకులు సుధాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, రాంచంద్రయ్య, తులసిరాం నాయక్, రాము, గోవింద్ యాదవ్, మన్యంకొండ నరేందర్, వెంకటేష్ యాదవ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దాలి

**వారసత్వ కట్టడాల పరిరక్షణ అందరి బాధ్యత**

**పర్యాటక ప్రాంతాలతో ములుగు జిల్లాకు విశిష్ట స్థానం**

**చరిత్ర, సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**

ములుగు జిల్లా మే20(మీడియా టుడే)
ములుగు జిల్లాను పూర్తిస్థాయిలో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని, వారసత్వ కట్టడాలను పరిరక్షించడం అందరి బాధ్యత అని, పర్యాటక ప్రాంతాలతో ములుగు జిల్లాకు విశిష్ట స్థానం ఉందని, జిల్లా చరిత్ర, సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" వేడుకలలో భాగంగా బుధవారం ములుగు మండలం జాకారం గ్రామంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్, నేషనల్ హైవే యు-టర్న్ వద్ద నుంచి గ్రామంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పురాతన శివాలయాన్ని సందర్శించి, ఆలయ చరిత్రను పర్యాటక శాఖ గైడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాను పర్యాటక రంగంలో మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు, స్థానిక చారిత్రక సంపదను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంతో పాటు ఇతర అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన బొగత జలపాతం, లక్నవరం సరస్సు, మేడారం సమ్మక్క-సారలమ్మల ఆలయం, తాడ్వాయి హట్స్, ఏటూరునాగారం వైల్డ్‌లైఫ్ శాంక్చురీ, బ్లాక్‌బెర్రీ ఐలాండ్ వంటి వైవిధ్యభరితమైన పర్యాటక ప్రాంతాలతో జిల్లా విరాజిల్లుతోందని కొనియాడారు. సుమారుగా ఎనిమిది నెలల పాటు పర్యాటక




సీజన్ కొనసాగుతుందని, ములుగు జిల్లాకు హైదరాబాద్ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల తరహాలో జిల్లా పర్యాటక రంగాన్ని మరింత పటిష్టంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానిక యువతకు, ప్రజలకు స్టాల్స్, పార్కింగ్, గైడ్‌ల రూపంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, జిల్లా ఆర్థిక వ్యవస్థ స్వయంసమృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా పర్యాటక రంగాన్ని మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల తో ప్రత్యేక పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పర్యాటక అభివృద్ధిలో భాగస్వామ్యమవడానికి, జిల్లాను మరింత మెరుగుపరచడానికి ప్రజలు, పర్యాటక ప్రేమికులు తమ విలువైన సలహాలు, సూచనలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు సంపత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, విద్యా శాఖ అధికారి సిద్ధార్థ్ రెడ్డి, బిసిడబ్ల్యుఓ ప్రేమలత, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపిడిఓ రహీమ్, జాకారం సర్పంచ్ దాసరి సమత, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలి

### పి శేఖర్ రావు డిమాండ్


మీడియా టుడే గరిడేపల్లిమే 19:
ఈరోజు ఎమ్మెస్ భవన్ గరిడేపల్లిలో జరిగిన సిపిఎం పార్టీ మండల సమావేశంలో శేఖర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చి 11 ఏళ్లవుతున్న డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులపై భారం వేస్తుందని అన్నారు మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచకుండా ఉంచి ఎన్నికల అనంతరం లీటర్కు ఐదు రూపాయలు పెంచడం ఈ ప్రభుత్వ నైజం అర్థమవుతుందని అన్నారు ఆదాని అంబానీ లకు అనుకూలమయ్యే విధంగా చట్టాలు చేస్తూ పేదలపై అక్క చూపిస్తుందని అన్నారు కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడులు పెడుతూ ప్రపంచ బ్యాంకు వత్తాసు పలుకుతుందని అన్నారు 12:00 పని చేయాలని సంఘం పెట్టి హక్కు లేకుండా కనీస వేతనాల చట్టం అమలు కాకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయని అన్నారు బిజెపి ప్రభుత్వం పొదుపు చేయాలని ప్రజలకు చెబుతూ విదేశాలు తిరుగుతూ




ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ప్రజాదనాన్ని ధ్రునియోగం చేసి ప్రజాస్వామికంగా మొన్న జరిగిన ఎన్నికల్లో అధికారులకు వచ్చి సామాన్యులపొట్ట గొడుతున్నారని అన్నారు దేశానికి స్వతంత్రం వచ్చి వచ్చిన నాటి నుండి 14 మంది ప్రధాన మంత్రులు చేసిన అప్పు 48 వేల కోట్లు 12 సంవత్సరాల్లో మన మోడీ గారు చేసిన అప్పు ?1,6 కోట్లు నా కుటుంబాలు లేదు ప్రజలే నా దేవుళ్ళని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న ఈ బిజెపి ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు ఇంటికి పంపుతారని అన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మల సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎస్ కే,యాకూబ్ యానాల సోమయ్య మాజీ ఎంపీటీసీ సుశీల,దోసపాటి భిక్షం, బి శ్రీనివాస్,మీసాల మట్టయ్య, మండవ సైదులు, తదితరులు పాల్గొన్నారు

# సీతమ్మసాగర్ మునక పేరుతో ఇసుక దందా..

**- గోదావరిలో తవ్వకాలు వెంటనే నిలిపివేయాలి : కోలేటి భవాని శంకర్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే20(మీడియా టుడే):**
గోదావరి నదిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని సామాజిక కార్యకర్త కోలేటి భవాని శంకర్ డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకముందే "మునక ప్రాంతం" పేరుతో డీసిల్టింగ్ అనుమతులు ఇచ్చి లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపులకు మార్గం సుగమం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.అశ్వాపురం మండలంలో ప్రతిపాదిత సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల అంశంపై ఇప్పటికే ఎన్‌జీటీ జోక్యం చేసుకుని పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఇదే అవకాశంగా తీసుకుని ములుగు జిల్లా మంగపేట మండలం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధి వరకు గోదావరిలో డీసిల్టింగ్ పేరుతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని భవాని శంకర్ పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాతే అసలు మునక ప్రాంతం ఎంత ఉంటుందో అంచనా వేయాల్సి ఉంటుందని, అంతకుముందే మునక పేరుతో ఇసుక తరలింపులకు అనుమతులు ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులతో చర్చించినట్లు వెల్లడించిన ఆయన, అవసరమైతే ఎన్‌జీటీలో కేసు దాఖలు చేసి అనుమతులు రద్దు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.ప్రాజెక్టు లేకుండానే మునక... మునక పేరుతో ఇసుక... ఇసుక పేరుతో కోట్ల వ్యాపారం జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, తక్షణమే ఇసుక తరలింపులు నిలిపివేసి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**నిందుతుని వద్ద బంగారు పుస్తెలు,వెండి కళ్ళు,**

**నగదు రూ.2,000/-, కార్ జాకి మరియు స్పీకర్లు స్వాధీనం**

**నిందితునిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదు**

**చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20**
వరుస దేవాలయ దొగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి సిఐ రవీందర్ తెలిపారు ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మోకినపల్లి బాబు,తండ్రి దేవయ్య, వయస్సు 36 సంవత్సరాలు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి సులభమార్గంలో డబ్బులు సంపాదించాలనుకొని నిర్ణయించుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో, కొలనూరు ఎల్లమ్మ దేవాలయంలో, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయంలో, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయంలో, రామన్నపేట దాసాంజనేయ దేవాలయంలో మరియు రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయలలో దొంగతనాలకి పాల్పడి, జల్సాలు చేసి, మిగిలిన దొంగిలించిన సొత్తును వేములవాడలో విక్రయించేందుకు వెళ్తుండగా పల్లిమక్త గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీస్ వారిని చూసి పరిపోతుండగా మోకినపల్లి బాబు ని అదుపులోకి తీసుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, నగదు రూ. 2,000/-, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగలించిన వెండి కళ్ళు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజు లను సి.ఐ అభినందించారు

# ప్లాస్టిక్ వ్యర్థాల వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను పరిశీలించిన డిపిఓ

**-గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 20 :** ఆలూర్ మండల కేంద్రంలో రూ. 32 లక్షల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌ను జిల్లా పంచాయతీ అధికారి డీపీవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం లక్ష్యంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా ఆలూర్ గ్రామపంచాయతీలో ఈ తరహా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహణ రికార్డులు, పన్నుల వసూళ్ల రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ పత్రాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను డీపీవో పరిశీలించారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలు సహకరించాలని, చెత్తను తడి-పొడి విధానంలో వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ గ్రామాల కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర విజయ్, ఎంపీడీవో గంగాధర్, డిఎల్పిఓ శివకృష్ణ, ఎంపీవో రఘురామ్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఉప సర్పంచ్ మోహన్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రవీణ్, రంజిత్, సాయిలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఎస్సై రహీం సేవలు మరువలేనివి

**పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పోలీస్ శాఖలో మచ్చ లేకుండా, ఉన్నతాధికారులతో, ఎలాంటి విభేదాలు లేకుండా, రాజకీయ నాయకులను కూడా సమన్వయం చేసుకుంటూ, సమాజసేవే పరమావధిగా భావించి పోలీస్ శాఖలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న మంచి వ్యక్తి ఎస్సై రహీం సేవలు మరువలేనివని కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, ఏపూరి మహేందర్, టి పి సి సి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులఆధ్వర్యంలో ఎస్సై రహీం - జరీనా బేగం దంపతుల పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సక్రమంగా విధి నిర్వహణను కొనసాగిస్తూ దాదాపు 40 సంవత్సరముల పాటు మచ్చలేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఉదార స్వభావులుగా పేరు తెచ్చుకున్న రహీం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పని చేశారని, 1986లో పేరూరు వద్ద గోదావరి వరదలలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడటం, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో గాలింపు చర్యల్లో భాగంగా అడవిలో తిరగటం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో అత్యంత చొరవ చూపడం,2015 నుండి ఇంటిలిజెన్సీ వ్యవస్థలో పనిచేసే ఎన్నికలు మరియు ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక గుర్తింపు పొంది బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. తదనంతరం సన్మాన గ్రహీత రహీం గారు మాట్లాడుతూ ఈరోజు మీరంతా నాపై చూపిన వాత్సల్యము ప్రేమ, సన్మాన సత్కారములు జీవితంలో వెలకట్టలేనివని, పోలీసు శాఖలో నేను చేసిన సేవలకు నాకు లభించిన ఈ అదృష్టాన్ని ఎన్నటికీ మరువలేని కృతజ్ఞత భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొమ్మనేపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావతలాలు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు,రాయల లక్ష్మయ్య,ఇల్లందు ఏం ఎం సి డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, గట్టి కొప్పుల నారాయణరెడ్డి దామోదర్ రెడ్డి, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, హట్కర్ శంకర్,బానోత్ రాందాస్-సునీత,రాయల ఉపేందర్,భూక్యా కిషన్,పాటిబండ్ల ప్రసాద్,గుగులోత్ రవి, బండి ఉపేందర్, బాధవత్ నాగరాజు,ఎస్ కే రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య ఉప్పుగండ్ల భద్ర రావు, అయితనబోయిన విఠల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసు ను చేధించిన పోలీసులు : నిందితుడు అరెస్ట్

**-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో మే 15 న జరిగిన మహిళ హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. కేసు వివరాల ప్రకారం.మే 16 న గోపిశెట్టి సాయిరామ్ ఏ సాయి అనే వ్యక్తి తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేదూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని... కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజు లాగే మే 15 న ఉదయం మేదూరు నుండి మధిరకు విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందిందని, అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి 'మీ అక్క నా దగ్గర ఉంది, మాట్లాడుకోవాలి' అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైందని తెలిపారు. ఆమె మెడ, నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు ఏ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైందన్నారు. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగిందని తెలిపారు. 15.05.2026 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని




ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. 20.05.2026 తేదీన అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు. వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి . మధు, మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

# మున్సిపల్ నిర్లక్ష్యంపై కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ఆగ్రహం

**చెత్త సేకరణ, తాగునీరు, వీధిలైట్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 20,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణ మున్సిపాలిటీలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి చెత్త సేకరణకు వినియోగించే వాహనాలు తరచూ రిపేర్లకు గురవుతున్నప్పటికీ వాటిని సకాలంలో మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ట్రాక్టర్లు, జెసిబిలు, ట్రాలీలు చెడిపోయాయనే కారణాలు చూపిస్తూ వారానికి ఒక్కసారి మాత్రమే చెత్త సేకరణ చేపడుతున్నారని ఆరోపించారు.నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత వార్డుల ట్రాలీ డ్రైవర్లను మార్చడం తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. గతంలో ప్రతి చెత్త బండికి ఒక డ్రైవర్‌తో పాటు ఒక కార్మికుడు ఉండేవారని, ప్రస్తుతం కార్మికులను తొలగించి కేవలం డ్రైవర్లతోనే చెత్త సేకరణ నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో గృహిణులే స్వయంగా చెత్త బండుల వద్దకు వచ్చి చెత్త వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనిపై మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌ను కలవాలని ప్రయత్నించినా సమయం ఇవ్వడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదని మండల శ్రీదేవి శ్రీనివాస్ ఆరోపించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి అధికారులు సహకరించకపోతే వార్డుల ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.వార్డుల్లో సైడ్ కాల్వల శుభ్రత పనులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఒక్క కార్మికుడే పని చేస్తున్నాడని తెలిపారు. కాల్వల నుంచి తీసిన చెత్తను తరలించేందుకు ట్రాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఆ చెత్త తిరిగి కాల్వల్లోనే పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా అనవసరమైన కార్యక్రమాలు, ప్రచారాలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఇటీవల చైర్‌పర్సన్, కమిషనర్ వార్డుల పర్యటనకు వచ్చిన సమయంలో తమ 26వ వార్డుకు జెసిబి వాహనం పంపించాలని స్వయంగా కోరినట్లు గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు జెసిబి పంపకపోగా, డీజిల్ లేదు, డ్రైవర్ లేదు అంటూ శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాధ్యతారహిత్యంగా సమాధానాలు చెబుతున్నారని మండిపడ్డారు.పారిశుధ్య సమస్యలతో పాటు తాగునీటి కొరత కూడా తీవ్రంగా వేధిస్తోందని కౌన్సిలర్ తెలిపారు. ఎండాకాలం తీవ్రంగా ఉన్నప్పటికీ వార్డులో తాగునీటి సమస్యను ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. అదేవిధంగా వీధిలైట్ల కోసం కొత్త స్తంభాలు ఏర్పాటు చేసినా, క్లాంప్స్ లేవనే సాకుతో లైట్లు అమర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ఈ అన్ని సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్న మండల శ్రీదేవి శ్రీనివాస్, వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈ నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

**-సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్**

**మర్క్యూక్ మే 20(మీడియా టు డే )**
నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని సర్పంచ్ భవాని బాలకిషన్ ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ అన్నారు.మర్క్యూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఒక్కటవ వార్డులో కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ త్రాగునీరు సరిగా రాకపోవడంతో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు సర్పంచ్ కి చెప్పడంతో వెంటనే స్పందించిన



సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ ఒకటవ వార్డులో పర్యటించి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటవ వార్డులో వేసవికాలం దృష్ట్యా కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ త్రాగునీరు సరిగా రాకపోవడంతో అది గ్రహించిన సర్పంచ్ మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.వారితోపాటు వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,నిరుడీ రాజు, వాటర్ మెన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండలో ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ

## సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్



**మీడియా టుడే గరిడేపల్లి మే 19:**
గరిడేపల్లి మండల పరిధిలోనివెలిదండగ్రామ ప్రజల మరియు ఉపాధి హామీ కూలీల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్ అన్నారు. గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ రోజు బుధవారంఉచితంగా ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలు ఎండ దెబ్బకు గురికాకుండా, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకే ఈ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాం. కూలీలు పని ప్రదేశంలో తగినంత నీరు తాగుతూ, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రానున్న రోజుల్లో కూడా కూలీలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను గ్రామ పంచాయతీ తరపున అందిస్తాంఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, స్థానిక వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, సుజాత,గ్రామ ఉపాధి హామీ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూలీలు పాల్గొన్నారు.

# నేడే ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్‌పై ప్రత్యేక సమావేశం

**ములుగు పర్యాటక రంగానికి ప్రపంచ స్థాయి గుర్తింపు.**

**ఇన్ఫ్లుయెన్సర్ లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్ లకు ప్రత్యేక ఆహ్వానం.**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా మే20(మీడియా టుడే)**
ములుగు జిల్లా పర్యాటక రంగాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న 'ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇన్ఫ్లుయెన్సర్ లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా ఈ వినూత్న పోటీని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్లు ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, ఆదివాసీ సంస్కృతి, ఇతర పర్యాటక ప్రాంతాలపై 4ఖ రీల్స్ రూపొందించి సమర్పించాలని కోరారు. ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా హ్యాండ్లర్ లకు పోటీ నిర్వహణపై విధి విధానాలు పలు అంశాల గూర్చి పూర్తి వివరాలు ఈ సమావేశంలో తెలియజేయునట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. పోటీ వివరాలు: 1. గడువు: మే 21 నుండి మే 30 శనివారం సాయంత్రం 5 గంటల వరకు 2. సమర్పణ: ములుగు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పెన్‌డ్రైవ్ ద్వారా లేదా ఇూ=ూ రఫీక్ - 99483 92976, ూూ=ూ వేణు - 9494970535 వాట్సాప్ నంబర్లకు పంపాలి. 3. బహుమతులు: మొదటి బహుమతి ?21,000/-, ద్వితీయ ?15,000/-, తృతీయ ?10,000/- 4. ఫలితాలు: జూన్ 2వ తేదీన ప్రకటిస్తారు. బహుమతులు రాని రీల్స్‌లో కంటెంట్ నాణ్యంగా ఉంటే, వాటిని సదరు క్రియేటర్ల పేర్లతో జిల్లా అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో కొలాబరేషన్ ద్వారా ప్రచురిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పోటీ ద్వారా ములుగు పర్యాటక ప్రాంతాలకు, స్థానిక క్రియేటర్లకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మెడికల్ షాపుల బందు



**రాయికల్-మీడియా టుడే-మే 20:**
రాయికల్ పట్టణంలో బుధవారం ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు నియంత్రించాలని... కార్పోరేట్ సంస్థల డిస్కౌంట్ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన బంద్ విజయవంతం అయింది. రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీచౌక్ నుండి శివాజీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి దుకాణాలు మూసివేయించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గరిపల్లి శ్రీనివాస్, సభ్యులు గడ్డల శ్రీనివాస్, ఇమ్రాన్ హసం, విశ్వనాథం, రాంకిశోర్, రమేశ్, నాగమల్ల శ్రీకర్, నర్సయ్య, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది: భూక్య జంపన్న

## 50 రోజులు గడిచినా రైతులకు పూర్తి స్థాయిలో నిధులు అందలేదని విమర్శ



**ములుగు జిల్లా బ్యూరో మే 20,మీడియా టుడే.**
ఎన్నికల సమయంలో రైతులకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం రైతు భరోసా పథకం అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 45 రోజుల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించినప్పటికీ, 50 రోజులు గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో రైతులకు చెల్లింపులు జరగలేదని విమర్శించారు .ప్రస్తుతం ప్రభుత్వం కేవలం రెండు ఎకరాల వరకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసి, మిగతా రైతులను నిరాశలోకి నెట్టిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోళ్ల కోసం రైతులు అప్పులు చేసి వ్యవసాయం సాగిస్తున్న సమయంలో ప్రభుత్వం సరైన సమయంలో పెట్టుబడి సాయం అందించకపోవడం రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జంపన్న విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రైతులు, వ్యవసాయం గుర్తుకు వస్తాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి పంట సీజన్‌కు ముందుగానే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసి రైతులకు భరోసా కల్పించారని తెలిపారు. అలాగే ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో రైతులు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటూ, అప్పటి పరిస్థితులు ఎంతో మెరుగ్గా ఉండేవని చర్చించుకుంటున్నారని జంపన్న అన్నారు. రైతులను ఆదుకున్న నాయకుడిగా కేసీఆర్‌ను రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించిన భూక్య జంపన్న, వెంటనే రైతు భరోసా నిధులను రైతులందరికీ పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను ప్రభుత్వం వెంటనే మార్చుకోవాలని, లేనిపక్షంలో రైతాంగం తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఫిర్యాదులపై పారదర్శక విచారణ జరపాలి సీపీ సన్ ప్రీత్ సింగ్

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**వరంగల్, జిల్లా బ్యూరో మే 20, మీడియా టుడే.**
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును సమీక్షించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, రిసెప్షన్ విభాగం, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, రౌడీ షీటర్లు మరియు అనుమానితుల రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమైన పోలీస్ కమిషనర్, వారి సమస్యలను అడిగి తెలుసుకుని విధుల్లో మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్ గ్రామాల వారీగా పర్యటించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని



సూచించిన సీపీ, ప్రతి గ్రామంలో ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సీఐ శ్రీనివాస్, చెన్నారావుపేట మరియు నెక్కొండ ఎస్ఐలు రాజేష్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దు

## స్వర్ణ విజయ చంద్ర - నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు క్లస్టర్ పరిధిలోని రైతులతో బుధవారం స్వర్ణ విజయ చంద్ర విత్తనాలు ఎంపికలో పలు సూచనలు సలహాలు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,అలా కాకుండా ఏమైనా డబ్బులు అడ్వాన్సు తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయలని రైతులకు సూచించారు. ఈ క్రమంలో బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవడం తమ విధి అని,అవి అవసరమైనప్పుడు ఉపయోగపడతాయన్నారు. లైసెన్సులు లేని నకిలీ వ్యాపారులు వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాల విక్రయిస్తూ బిల్లులు ఇవ్వమనిదళార్లు వస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గడ్డి మందు తట్టుకునే రకాలు బిటి విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని,ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు కనుక కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రైతు నమోదు ప్రక్రియను మే 31 కల్లా పూర్తి చేయాలని ఏఈఓ లను ఆదేశించారు. రైతులు ఎవరైతే రైతు నమోదు చేయించుకోలేదు వెంటనే వ్యవసాయ విస్తీర్ణం అధికారుల దగ్గరికి వెళ్లి త్వరగా చేయించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ,ఎర్రుపాలెం క్లస్టర్ ఏఈఓ బాలకృష్ణ,రైతులు తదితరులు పాల్గొన్నారు

# 24 గంటల్లో ఆలయ చోరీ కేసు ఛేదన

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్.. రూ.2.40 లక్షల విలువైన వెండి సామాగ్రి స్వాధీనం



**వరంగల్ జిల్లా బ్యూరో మే 20, మీడియా టుడే.**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆత్మకూర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆలయంలో జరిగిన చోరీ కేసును కేవలం 24 గంటల్లో ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.2 లక్షల 40 వేల విలువైన 1080 గ్రాముల వెండి ఆలయ సామాగ్రితో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను పరకాల ఏసీపీ సతీష్ బాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమవరం ప్రాంతానికి చెందిన కల్లకూరి కిరణ్ బాబు, అనంతపూర్ జిల్లాకు చెందిన సందీప్ కుమార్ ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడెప్పాడు గ్రామంలోని ఆలయంలో చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఆలయానికి చెందిన వెండి సామాగ్రిని అపహరించినట్లు చెప్పారు.ఈ ఘటనపై ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదుతో ఆత్మకూర్ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించిన పోలీసులు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనంతరం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు కిరణ్ బాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి 50కి పైగా చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి చోరీ చేసిన ఆలయ వెండి సామాగ్రితో పాటు వారు వినియోగించిన కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆలయ చోరీ కేసును వేగంగా ఛేదించి, నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు పోలీస్ సిబ్బందిని పరకాల ఏసీపీ సతీష్ బాబు అభినందించారు.

## మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ మీడియా , కమ్యూనికేషన్ కన్వీనర్‌గా చిప్పకుర్తి శశిధర్

**మందమర్రి / మీడియా టుడే,మే 20 2026:**



మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్‌గా తనను రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నియామకం చేశారనిచిప్పకుర్తి శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శశిధర్ వివరిస్తూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీ గడ్డం వంశీకృష్ణ , మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను ప్రజల ముందుంచి ఎండగడుతూ, పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతానని తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**నాగార్జునసాగర్, నల్గొండ జిల్లా (మీడియా టుడే)**



యాదాద్రి జిల్లా: శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని ఈరోజు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిమరియు నూతన దంపతులైన అజిత్ రెడ్డి - లక్ష్మీ సౌజన్య (ఐ పి ఎస్) ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,మంత్రోత్సవాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ సాంప్రదాయ బద్ధంగా ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులందరినీ పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించి,స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్సీ తో పాటు బాబురావు గౌడ్,అభిషేక్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ షాపులు బంద్

**మీడియా టుడే:**



ఆల్ ఇండియా కెమిట్స్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దేశ వ్యాప్తంగా నిర్వహించిన బందుకు మధిరలో విశేష స్పందన లభించింది. ఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బందు చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు,కోశాధికారి వై శ్రీనివాసరావు తెలిపారు. మధిర పట్నంలోని మెడికల్ షాపులన్నీ స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించారు. అక్రమ ఈ-ఫార్మాసిల నియంత్రణ, మందులపై భారీ డిస్కౌంట్ నియంత్రణ ,జిఎస్సార్ 220 (ఈ) నిబంధనలో అమలు వంటి పలు అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా అక్రమంగా మందులు విక్రయాలు పెరగడంతో చిన్న మధ్యతర మెడికల్ దుకాణాలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రోగుల భద్రత నాణ్యమైన ఔషధాల సరఫరా ఫార్మసీ రంగా పరిరక్షణ కోసమే ఈ బందు నిర్వహించామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు దొడ్డ మురళి, వై రాము, వెచ్చ శ్రీను, వి అనంతరామయ్య, కే వంశీ, జి రామ, శ్రీను,వెంకట్, సాగర్ శ్రీను, మెడికల్ షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలు

**కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక ప్రక్రియ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే20( మీడియా టుడే):**
గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ జీఓ--38 ప్రకారం, ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు బదిలీలు నిర్వహించినట్లు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ తెలిపారు.బుధవారం పీఎంఆర్సీ సమావేశ మందిరంలో అధికారుల అబ్జర్వర్ కమిటీ, ఉద్యోగుల కమిటీ సభ్యుల సమక్షంలో కుక్‌లు, కామాటీలు, వాచ్‌మెన్లు, కార్యాలయ సహాయకులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొత్తం 123 మంది సిబ్బందిలో 40 శాతం మేర 50 మందికి బదిలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భార్యాభర్తలు, వికలాంగులు, వైద్య కారణాలు, వితంతు మహిళలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.బదిలీలలో భాగంగా 28 మంది కుక్‌లలో 13 మంది, 41 మంది కామాటీలలో 17 మంది, 20 మంది వాచ్‌మెన్లలో 8 మంది, 34 మంది కార్యాలయ సహాయకుల్లో 12 మందికి బదిలీలు చేపట్టినట్లు వెల్లడించారు.బదిలీల ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించి సిబ్బంది సంతృప్తి చెందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, ఇల్లందు ఏటిడీవో భారతీదేవి, పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, కమిటీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి -ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు**

**ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పన - పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయి**

**జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతం**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఖిల్లా లో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు.ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది




విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యా టక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదులకు అతీతంగా విద్యాభ్యాసం

**భవిష్యత్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు:**

**-డా. అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20 :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, జిల్లా కలెక్టర్ మరియు చైర్‌పర్సన్ సమగ్ర శిక్ష మార్గదర్శకత్వం ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు.మే 15 నుండి ప్రారంభమైన ఈ 15 రోజుల సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ మరియు టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నారు. మొత్తం 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి. ఇందులో 11 కంటే ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యా



ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం మరియు వ్యక్తిత్వ వికాసానికి అవకాశాలు కల్పిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ఈ క్యాంపులు విద్యార్థులకు తరగతి గదులకు అతీతంగా సార్థకమైన అభ్యాస అనుభవాలను అందిస్తూ సహపాఠ్య కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించేందుకు దోహద పడుతు న్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ ంటూ ఈ కార్యక్రమాలకు విశేష స్పం దన లభిస్తుందన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలను క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రావు సమన్వయం చేస్తూ విద్యార్థుల పాల్గొనుటను పర్యవేక్షిస్తున్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంపుతో పాటు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం భవిష్యత్ సిద్ధతకు ఎంతో దోహదపడుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా మెడికల్ షాపుల బంద్

**నర్సంపేటలో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసిన మెడికల్ వ్యాపారులు**

**మందుల విక్రయాల్లో నియంత్రణ అవసరం.. ప్రజల ఆరోగ్య భద్రతకే ఈ నిరసన అంటున్న వ్యాపారులు**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 20,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణంలో దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మెడికల్ షాపు యజమానులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారా జరుగుతున్న మందుల విక్రయాలను నిరసిస్తూ నర్సంపేట డివిజన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ బంద్ చేపట్టారు. పట్టణంలోని అనేక మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూతపడటంతో వ్యాపారులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారా నియంత్రణ లేకుండా మందులు విక్రయించడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని అన్నారు. డాక్టర్ సూచన లేకుండానే కొన్ని మందులు ఆన్‌లైన్ ద్వారా సులభంగా అందుబాటులోకి రావడం వల్ల మందుల దుర్వినియోగం పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్, నిద్ర మాత్రలు, ఇతర కీలక ఔషధాలు సరైన వైద్య సూచనలు లేకుండా వినియోగిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.స్థానిక మెడికల్ షాపులు ప్రజలకు అత్యవసర సమయాల్లో సేవలు అందిస్తూ వైద్యుల సూచనల మేరకు మందులు అందిస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కూడా ప్రజలకు అవసరమైన మందులు అందించేది స్థానిక మెడికల్ షాపులేనని పేర్కొన్నారు. కానీ ఆన్‌లైన్ ఫార్మసీల విస్తరణతో చిన్న స్థాయి మెడికల్ వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ప్రజలు ఆన్‌లైన్‌లో మందులు కొనుగోలు చేసే సమయంలో నకిలీ మందులు, గడువు ముగిసిన ఔషధాలు లేదా తప్పు మందులు వచ్చే అవకాశాలను కూడా గుర్తించాలని సూచించారు. వైద్య నిపుణుల పర్యవేక్షణ లేకుండా మందులు వాడటం ఆరోగ్యానికి హానికరమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రభుత్వం ఆన్‌లైన్ ఫార్మసీలపై కఠిన నియంత్రణ విధించాలని, లైసెన్సు నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ రంగాన్ని కాపాడటంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పాలాయి రవి, కోశాధికారి పులిగిల్ల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ మోతే నరేందర్ రెడ్డి, సభ్యులు కుమార్, కిరణ్, రాము, అరుణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి**


**కోదాడ, మే 20**
కోదాడ పట్టణంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశం అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి మాట్లాడుతూ 2026-27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతో కొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో, గ్రామాలలో తిరుగుతూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తుగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అడ్మిషన్స్‌కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీసం



తనిఖీలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహణ

**సంగారెడ్డి జిల్లా, బ్యూరో మే 20:--**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో టూరిజం వారోత్సవం సందర్భంగా బుధవారం పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, విద్యార్థులు, యువత, మున్సిపల్ అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చారిత్రక,



సాంస్కృతిక వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పటాన్‌చెరు తొంబ్స్ ప్రాంత చరిత్రకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, యువతలో వారసత్వ సంపదపై అవగాహన పెంపొందించేందుకు హెరిటేజ్ వాక్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.టూరిజం వీక్‌లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువత చరిత్రను తెలుసుకొని వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**రైతులు అధైర్య పడొద్దు.. మధ్యవర్తులను ఆశ్రయించవద్దు**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20**
27,600 మంది రైతులకు 286,60 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతుల నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు సూచించారు.బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై అధికారులు, ఆర్డీవో లు, తహసిల్దార్ లు వ్యవసాయ శాఖ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..రైతుల వద్ద నుంచి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని ,జిల్లాలో గతం కంటే అత్యంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా రైతుల నుంచి ఈరోజు వరకు 200,602.200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 39,541 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి, 27,600 మంది రైతులకు 286,60 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టర్పాలీను కవర్లను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 20, 2026:**
గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు, రికార్డులు, సి సెక్షన్ ఆడిట్, తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని, మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు, యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. శ్రీదేవి, డా. సుధాకర్, డా. అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డి. పి. ఓ. ప్రశాంతి, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెప్తున్నదొకటి క్షేత్రస్థాయిలో మరొకటి



**మెదక్ జిల్లా(మీడియాటుడే) మే 20**
మెదక్ జిల్లా కలెక్టర్ అధికారులు ప్రతిరోజు ధాన్యాన్ని కొనుగోలు ముమ్మరంగా చేస్తున్నామని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా కొనుగోలు పూర్తిగా కాలేదు చాలా వరకు మెదక్ మండలంలో వెల్దుర్తి మండలం లో రైతులు వడ్లను కల్లాల నుండి తీసుకొచ్చి రోడ్లపై ఆరబోసి సంచుల్లో నింపి తూకం వేసుకున్నప్పటికీ లారీల జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఒకవైపు వర్షం ఏసయమంలో పడుతుందో తెలియని పరిస్థితి ఉండగా వడ్లకు కాపలాగా పగటిపుట ఎండలో ఉండడం ఎండ వల్ల వారికి అనారోగ్య పరిస్థితులు తలెత్తుతున్నాయి. కావున వెంటనే ప్రభుత్వం రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పరిచి వెంటనే తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే చాలావరకు ధాన్యం తరలింపు కోసం రైతులు రోడ్డెక్కిన పరిస్థితి తెలిసిందే ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సివిల్ సప్లై అధికారులు మారుమూల గ్రామాల్లో కూడా దృష్టి సారించి వారి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అంటున్నారు.

## ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేస్తోంది : ఎమ్మెల్యే పాయం



**మణుగూరు,మే20( మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గాంధీ నగర్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధి పొందిన పాండ్ర వరలక్ష్మి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గృహ యజమాని కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశం విజయవంతంగా పూర్తవ్వాలని, కుటుంబ సభ్యులు ఆనందం, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ఇప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఇప్పల సింగారం ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ దొబ్బల వెంకటప్పయ్య, ఎస్. గణేష్ రెడ్డి, తిరుమలేష్, కూచిపూడి బాబు, జిల్లా ముఖ్య నాయకులు, ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 20, 2026:**
వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లో గల రైస్ మిల్, కోటపల్లి మండలం సర్వాయిపేటలో గల గోదాం, వేమనపల్లి మండల కేంద్రంలో గల గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొంది ంచుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం...!

**కంచి స్వామీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ తొలి పుష్కర స్నానం"**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 20**
జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. పుష్కర స్నానాలు మే 21వ తేదీ నుండి 12 రోజుల పాటు జూన్ 1 వరకు 12 రోజులు జరగనున్నాయి.ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున,వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాలఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది.వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద క్వయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం30.63 కోట్ల నిధులను కేటాయించింది.పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున5.43గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీపుష్కర స్నానంచేసిఅంత్యపుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు.అదే రోజు సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పుష్కర స్నానం చేయనున్నారు.21 వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాలు నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు.రెస్క్యూబృందాలతో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్,నదీ ప్రాంతంలో నియమించారు.

**రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు"**

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణంచేశారు.పుష్కరాల సందర్భంగాప్రతిరోజూనిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు .దాదాపు 500 మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూతాగునీటి సౌకర్యంతోపాటు మరుగుదొడ్లనుఏర్పాటు చేశారు.లిలిలి300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు ఏర్పాటుకాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు.ఇందుకుగాను వైద్యులు, వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని 300 మందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు అందుబాటులో ఉంచనున్నారు.మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు.లిలి245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ కై ప్రత్యేక ఏర్పాట్లు"ఈ సారి సరస్వతీ అంత్య పుష్కారాలకులక్షా70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్,దేవాలయం తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు.ఈ 12 రోజులపాటుపారిశుద్ధ్యకార్యక్రమాలనిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు.పుష్కర ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరాజరిగే విధంగా చర్యలు చేపట్టారు. లిలిలి100 మంది గజ ఈతగాళ్ల నియామకం"పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 50 మంది గజ ఈతగాళ్లను నియమించారు. వీటితోపాటు సేఫ్టీ బోట్స్,లైఫ్ రింగ్స్, ఎస్.డి.ఆర్.ఎఫ్ టీంలను నియమించారు.పుష్కర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు ఈఓ కార్యాలయంలో మీడియా సెంటర్ చేశారు.

## వెల్జిపురం లో కంటి వైద్య శిబిరం విజయవంతం

**ప్రజల ఆరోగ్యంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది**

**వెల్జిపురం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 20**
ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో వెల్జిపురం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే మన ప్రధాన లక్ష్యం అన్నారు .కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామంలో మరిన్ని నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి వైద్యులు సిఫార్సు చేశారు. గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఈదురు గాలుల బీభత్సం.. శంశా రెడ్డిపల్లి తండాలో ఒక ఇంటి పైకప్పు ధ్వంసం

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20**



మెదక్ జిల్లా, వెల్దుర్తి మండలంలోని శంశా రెడ్డిపల్లి తండా గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. ఒక్కసారిగా వీచిన బలమైన గాలులకు గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఇంటిపై ఉన్న రేకులు పూర్తిగా ఎగిరిపోవడంతో ఇల్లు తీవ్రంగా దెబ్బతింది.రాత్రి సమయంలో హఠాత్తుగా వచ్చిన గాలివానతో ఇంట్లో ఉన్నవారు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. క్షణాల్లో రేకులు గాల్లోకి లేచి దూరంగా పడిపోవడంతో ఇంట్లోని సామగ్రి, బట్టలు, ధాన్యం, నిత్యావసర వస్తువులు అన్నీ వర్షపు నీటిలో తడిసి పూర్తిగా పాడయ్యాయి. కుటుంబ సభ్యులు రాత్రంతా భయాందోళనల మధ్యే గడిపారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ సిద్ధ్య, వార్డ్ నెంబర్స్ సికిందర్ భీమ్లా నాయక్, తాండ గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. "తలదాచుకునే గూడు కూడా దెబ్బతింది అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిద్ధ్య మాట్లాడుతూ, "ప్రకృతి విపత్తుతో నష్టపోయిన బాధ్యత కుటుంబం లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. అత్యవసర ఆర్థిక సాయం అందించాలి. అంతేకాకుండా బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి శాశ్వత నివాస సౌకర్యం కల్పించాలి" అని డిమాండ్ చేశారు."గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు అందకపోవడం బాధాకరం" అని భీమ్లా నాయక్, గ్రామస్తులు వాపోయారు. రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తగిన సహాయం అందించాలని తాండ ప్రజలు కోరుతున్నారు.

## కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

**రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు**

**చెత్తను రోడ్ల ప్రక్కన తగలబెట్టకూడదు - ఎంఎంసి కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: దమ్మాయిగూడ : మే 20**

కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని, రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు వేసిన, చెత్తను తగులబెట్టిన చట్టరీత్యా చర్యలు తప్పవని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్నగర్, దమ్మాయిగూడ ప్రాంతంలో కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేయాలని, ప్లాంట్ ఎదురుగా ఎస్సీటీవీ సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంబేద్కర్నగర్లో ప్రజలతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామ్ కీ సీఎస్ఆర్ నిధులతో రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సురక్షితమైన వాతావరణం కల్పించాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డీసీ వసంత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి కలెక్టర్ కె హరిత



**ఆసిఫాబాద్//కాగజ్నగర్**

జిల్లలో మొదటి విడత ఇందిరంమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు బుదవారం కాగజ్ నగర్ పట్టణంలో పలు వార్డులను ఉమ్మడి జిల్లా ఎం ఎల్ సి దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి ఎన్ ప్రకాష్ రావు, తో కలిసి కలెక్టర్ సందర్శించి స్థానిక నాలుగు ,పదహరు వార్డులలో నిర్మాణంలో ఉన్న పలు ఇండ్లను పరిశీలించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడుతలో మజురైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు కాగజ్ నగర్ మున్సిపాలిటి కి మజురైన ఇండ్ల నిర్మాణాలు నాణ్యతతో జరిగేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్య వేక్షించాలన్నారు లబ్దిధారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పని చేయలన్నారు వచ్చే నెలలో 2 వ విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుశీదని అర్హులైన లబ్దిదారులకు ఇల్లు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమములో మున్సిపల్ అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు , కౌన్సిలర్లు , కాలనీ వాసులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## జిల్లా స్థాయి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా మే20( మీడియా టుడే )**

రాష్ట్ర ప్రభుత్వం గత మార్చి 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఇప్పటి వరకు 10 థీమ్స్ తో జిల్లాలో ఇప్పటి వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట వివిధ కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయి లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 22వ తేదీన జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, ఆయా పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. శాఖల వారీగా అధికారులు సమన్వయంతో జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమానికి స్క్రీన్, సౌండ్ సిస్టం,స్నాక్స్, భోజన ఏర్పాట్ల ను చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అన్ని గ్రామాల సర్పంచ్ లు,కౌన్సిలర్లు,అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు,యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతాయని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడుదాం

**- 65 మిలియన్ టన్నుల లక్ష్య సాధనకు అంకితభావంతో పనిచేయాలి - జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు,మే20( మీడియా టుడే):**

మణుగూరు ఏరియాలో "మన సంస్థ -- మన గని -- మన బాధ్యత" అనే నినాదంతో ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మల్టీ డిపార్ట్మెంట్ బృందం కొండాపురం భూగర్భ గనిని, అనంతరం మణుగూరు ఓసీని సందర్శించి ఉద్యోగులు, అధికారులతో ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించింది.ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన మల్టీ డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్, మణుగూరు జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు సమిష్టి కృషి అవసరమన్నారు. సింగరేణిని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.2026--27 సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం, మణుగూరు ఏరియా లక్ష్యమైన 96.26 లక్షల టన్నుల ఉత్పత్తి సాధనకు అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సింగరేణి భూగర్భ గనుల్లో కొండాపురం గని ఉత్పత్తి, లాభాల పరంగా ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు.

**కంపెనీ పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై సమీక్ష...**

సమావేశంలో 2025--26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ సాధించిన పురోగతి, 2026--27 సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు, భూగర్భ గనుల్లో యంత్రాల వినియోగం, ఉపరితల గనుల్లో భారీ యంత్రాల పనితీరు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే బొగ్గు నాణ్యత, మార్కెటింగ్ రంగంలో ఎదురవుతున్న సవాళు , సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, మహిళా ఉద్యోగుల సంక్షేమం, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమని, సమిష్టి కృషితో ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని సమావేశంలో పేర్కొన్నారు.

**కంపెనీ ముందున్న సవాళ్లు..**

వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా, మార్కెట్ పోటీ, ప్రైవేట్ రంగం నుంచి పెరుగుతున్న సవాళ్లు, భవిష్యత్తులో సాంప్రదాయేతర ఇంధన వినియోగం పెరగడం వల్ల బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలపై జీఎం వివరించారు.ప్రస్తుత గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో కొత్త గనుల అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు.అనంతరం ఏజీఎం (ఐఈడీ) సి.హెచ్. రాంబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, భూగర్భ, ఉపరితల గనుల్లో యంత్రాల వినియోగంపై వివరించారు.ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ మాట్లాడుతూ మణుగూరు ఉపరితల గని, కొండాపురం భూగర్భ గనుల కోసం సంస్థ వెచ్చిస్తున్న నిధులు, లాభనష్టాల వివరాలను వెల్లడించారు.

## షావెల్ అగ్నిప్రమాదం వెనుక సాంకేతిక హెచ్చరికలున్నాయా

**- ముందస్తు సూచనలు ఉన్నా పట్టించుకోలేదా - అధికారుల మౌనం ఎందుకు**

**- ప్రమాదం జరిగింది... కారణాలపై స్పష్టత ఎక్కడ**



**మణుగూరు,మే20( మీడియా టుడే):**

సింగరేణి మణుగూరు ఏరియాలో నాలుగు రోజుల క్రితం జరిగిన షావెల్ అగ్నిప్రమాద ఘటనపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి .షావెల్కు సంబంధించిన సాంకేతిక సమస్యలపై కంపెనీ తరపున ఇంజనీర్ ముందుగానే లాగ్బుక్లో నమోదు చేసినట్లు సమాచారం.అయితే ఆ సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్నారా? సంబంధిత అధికారులు, సాంకేతిక విభాగం, రక్షణ వ్యవస్థలు ఎంతవరకు స్పందించాయి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ముందస్తు లోపాలను గుర్తించి పరిష్కరించి ఉంటే కోట్ల రూపాయల విలువైన యంత్రం ఇప్పటికీ వినియోగంలో ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారీ యంత్రాల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ, సమయానుకూల నిర్వహణ ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని కార్మిక వర్గాలు చర్చించుకుంటున్నాయి.లక్ష్య సాధనతో పాటు రక్షణ, పర్యవేక్షణకూ సమాన ప్రాధాన్యం అవసరం.ఇదిలా ఉండగా, గనుల్లో జరిగే ప్రమాదాలపై పూర్తి స్థాయి సాంకేతిక విశ్లేషణ, రక్షణ పరమైన సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారణాలు ఏవి? ఎలాంటి పరిస్థితుల్లో మంటలు చెలరేగాయి? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? అనే అంశాలపై స్పష్టమైన నివేదిక రావాల్సిన అవసరం ఉందని కార్మికులు పేర్కొంటున్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు భారీ యంత్రాలకు అవసరమైన మెయింటెనెన్స్, భద్రతా వ్యవస్థలు, ముందస్తు తనిఖీలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతుండగా, పూర్తి నివేదిక వెలువడిన తర్వాత అసలు కారణాలు ఏంటన్నది తేలే అవకాశం ఉంది.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలి

**అన్వేష్ రెడ్డి - రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 20**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన డీలర్ల అవగాహన సదస్సుకు సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూ డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రతి డీలర్ బాధ్యత అని అన్నారు. రైతులు మోసపోకుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విత్తనాల విక్రయాలు జరగాలని సూచించారు. విత్తనాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, వాటిని రైతులకు చేరవేయడంలో డీలర్లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి

**పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ - రోజుకు 20 లక్షల మంది కార్మికులతో పనులు నిర్వహణ**

**ప్రతి గ్రామంలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి - మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో వినియోగించాలి**

**టికేషన్ సర్వేతో కొత్త అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల మంజూరుకు అవకాశం - ఎన్‌పీఏలను సున్నాకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలి**

**నరేగా పనుల, చేయూత పింఛన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన స్పెషల్ సీఎస్**




నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ప్ సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ నరేగా కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని, ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని సూచించారు.ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ముఖ్యమంత్రి సుమారు 8 వేల వీవో భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన పనులను బుక్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్‌కు రూ.408.79 కోట్లకు పరిపాలనా అనుమతులు లభించగా, ఇప్పటివరకు రూ.65.20 కోట్ల మేర మాత్రమే క్లెయిమ్ చేయబడిందని, ఇంకా రూ.343.59 కోట్ల బ్యాలెన్స్ నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో ఈ నిధులను ప్రాధాన్యతగా బుక్ చేసి పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి జిల్లాకు సగటున రూ.30 కోట్లకు పైగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించాలన్నారు.గత ఏడాది నీటి సంరక్షణ పనుల్లో పలువురు కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ ఏడాది మరింత ఎక్కువ పనులు జరుగుతున్నప్పటికీ పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడంతో రాష్ట్రం ప్రస్తుతం 10వ స్థానంలో ఉందన్నారు. మనం చేపట్టిన వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.పనితీరు తక్కువగా ఉన్న మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నరేగా పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించాలని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అర్హులైన వారందరికీ వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 41 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, అందులో పోస్టల్ శాఖ ద్వారా 21 లక్షల మందికి నగదు రూపంలో పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మరో 20 లక్షల మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ జమ అవుతోందన్నారు.ఫేస్ రికగ్నిషన్ విధానం అమలుతో మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన లబ్ధిదారుల కారణంగా ఇప్పటికే సుమారు 20 వేల పెన్షన్లు తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులందరికీ లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో నిర్వహించిన పైలట్ సర్వేలో సుమారు 9 శాతం మంది లబ్ధిదారులు మరణించినట్లు గుర్తించామని పేర్కొన్నారు. లైవ్ అథెంటికేషన్ సర్వే పూర్తయ్యే సమయానికి కనీసం 5 శాతం మరణించిన లబ్ధిదారుల కేసులు గుర్తించినా మరో లక్ష మంది కొత్త అర్హులకు పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.నగదు రూపంలో పెన్షన్ పంపిణీని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. పెద్దపల్లి, జగిత్యాల, కొత్తగూడెం, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో ఇంకా సుమారు 2 వేల పోస్టల్ పంపిణీలు మాత్రమే ఉన్నాయని, వాటిని కూడా బ్యాంకింగ్ విధానానికి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలితెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా సదరం కేంద్రాలు ఏర్పాటు చేసి దివ్యాంగుల అంచనా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఇతర ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 80 నుంచి 100 శాతం తీవ్ర దివ్యాంగత కలిగిన సుమారు 23 వేల మంది ఉన్నారని, కొత్త పింఛన్ల మంజూరులో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎన్‌పీఏలను సున్నాకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలినిర్మల్ జిల్లాలో ఎన్‌పీఏలను పూర్తిగా సున్నాకి తగ్గించడం అభినందనీయమని పేర్కొన్నారు. జగిత్యాల, పెద్దపల్లి, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలు కూడా త్వరలోనే ఎన్‌పీఏలను జీరో స్థాయికి తీసుకురానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.స్త్రీనిధి రుణాల చెల్లింపులు, ఎన్‌పీఏల నియంత్రణపై ప్రతి నెల జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుకు సంబంధించి కొత్త జీవో విడుదలైందని, ఈ పథకం అమలు బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం అమలుకు ఎంపీడీవోలే అధికారులని పేర్కొన్నారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన పేద కుటుంబాలకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. ఇతర బీమా పథకాల ప్రయోజనం లేని ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొత్త పెన్షన్లు మంజూరు చేయాలంటూ మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రాధాన్యత క్రమాన్ని ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు,ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ నియోజకవర్గ అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీతోనే సాధ్యం

## బట్టి అజయ్ బట్టి స్వాతి




**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20**
బుధవారం నాడు మెదక్ పట్టణంలో టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో బట్టి అజయ్ మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యం వల్ల 1957 తొలి ఎన్నికల నుండి 2023 ఎన్నికల వరకు కూడా మెదక్ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదనేది అందరికీ తెలిసిన విషయమే. ఉమ్మడి మెదక్ జిల్లాను మూడు భాగాలుగా విభజించి, ఆర్థికంగా బలమైన నియోజకవర్గాలను జిల్లాలుగా అభివృద్ధి చేస్తూ, మెదక్ మరియు నర్సాపూర్ వంటి గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను మాత్రం నిర్లక్ష్యం చేయడం జరిగింది అని అన్నారు. ఇండస్ట్రియలైజేషన్ లేకపోవడం, అర్బనైజేషన్ దూరంగా ఉండటం, ప్రైవేట్ ఇన్వెస్ట్మెంట్స్ రాకపోవడం వల్ల మెదక్ యువతకు అవకాశాలు తగ్గిపోయాయి. ముఖ్యంగా టెన్త్ పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య కోసం యువత హైదరాబాద్‌కు వలస వెళ్తున్నారు. అక్కడే చదువుకుని ఉద్యోగాలు చేస్తూ, తమ స్వస్థలానికి దూరమవుతున్నారు. ఈ పరిస్థితి నన్ను ఎప్పుడూ కలచివేసేది.మెదక్ అభివృద్ధి చెందాలంటే ఇండస్ట్రియలైజేషన్ రావాలి, అర్బనైజేషన్ పెరగాలి, ప్రైవేట్ ఇన్వెస్ట్మెంట్స్ రావాలి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి, అదే శిక్షణను స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.మన రైతు బలపడితేనే మెదక్ బలపడుతుంది. రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగితేనే మన ప్రాంతం నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. ఆ లక్ష్యంతో రైతులకు అండగా నిలబడి, వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చేందుకు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.మెదక్‌ను టూరిజం హబ్‌గా కూడా అభివృద్ధి చేసే అపార అవకాశాలు ఉన్నాయి ముఖ్యంగా మెదక్ ఖిల్లా, సి ఎస్ ఐ చర్చ్, ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం వంటి ప్రదేశాలు ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా మారే సామర్థ్యం ఉన్నప్పటికీ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అవి అండర్ యుటిలైజ్డ్‌గా మిగిలిపోయాయి. నేడు మెదక్ యువతలో చాలామంది చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆటోలు నడుపుకుంటూ, వలసలు వెళ్లిపోతూ, కొంతమంది మద్యానికి బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్న పరిస్థితిని చూసి ఎంతో బాధ కలిగింది. అందుకే తెలంగాణను సర్వోదయ తెలంగాణగా తీర్చిదిద్దాలనే కవిత సంకల్పం నచ్చి, దృఢనిశ్చయంతో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ప్రత్యేకంగా మా మెదక్ యువతకు నేను ఇస్తున్న హామీ గురించి తెలుపుతూ.. రేపు తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం ఏర్పడితే మెదక్‌లో ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తాం, స్టేట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం, ఆటోమొబైల్, ఫార్మా, వంటి పరిశ్రమలను తీసుకొస్తాం,మెదక్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం. నిరుద్యోగ యువతకు సముచిత ఉపాధి అవకాశాలు కల్పించి, కేంద్ర రైల్వే శాఖ సహాయం తో రెగ్యులర్ ప్యాసింజర్ ట్రైన్స్ పెంచడం, మెదక్ నియోజకవర్గాన్ని ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందే స్థాయికి తీసుకెళ్తాం.ఏ విధంగా తెలుగు రాష్ట్రాలు గుర్తొస్తే నందమూరి తారక రామారావు గారి పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందో, తెలంగాణ గురించి మాట్లాడితే కరణం రామచంద్ర రావు పేరు చరిత్రలో నిలిచిపోయిందో, అదే విధంగా రేపటి రోజున మెదక్ ప్రాంతం గుర్తొస్తే “బట్టి అజయ్” అనే పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా, మెదక్‌ను సర్వతోముఖాభివృద్ధి దిశగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో టిఆర్ఎస్ పార్టీలో ముందుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టి స్వాతి చంద్రశేఖర్, తెలంగాణ జాగృతి మెదక్ జిల్లా అధ్యక్షుడు, రమేష్ గౌడ్, కేవల్. నందకిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికీ తీవ్ర గాయాలు.



**మహబూబ్‌నగర్, మే20 (మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా కొయిల్ కొండ మండల పరిధిలోని పెద్ద వాగు దగ్గర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొయిల్ కొండ నుంచి పెద్ద వాగు వెళుతున్న మార్గంలో బ్రిడ్జి పైన ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో స్థానికులు డ్రైవర్ రాజు కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు.పెద్ద వాగు పైన రోడ్డు వెడల్పు లేక ఇబ్బందులు పడుతున్నారు అని అవేదన వ్యక్తిం చేశారు. నాయకులు స్పందించి తక్షణమే వాగు వెడల్పు నిర్మాణ పనులు చేయాలని వారు తెలిపారు

# కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

**రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార**

**పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే20( మీడియా టుడే):**
కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 2వ తేదీన జరగనున్న ఇందిరమ్మ పండుగలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలను బుధవారం రాష్ట్ర ఆబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, అధికారులతో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ నిర్మాణం పండుగ ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జిల్లాలోని 3 గ్రామాలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలోని కొఠారి గ్రామంలో గిరిజన బిడ్డలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని, ఆదివాసీల ఇండ్ల కష్టాలు తొలగించిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళను ఇంటి పెద్దగా గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, విద్య సంస్థలను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంతో పాటు, మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించి ప్రజలకు మరింత చేరువలో వైద్యాన్ని ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరానికి గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం జనభాగీదారి అభియాన్




**ఆసిఫాబాద్ మే20 (మీడియా టుడే)**

పి ఏం జన్ మన్ కార్యక్రమం ద్వారా ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జనభాగీదారి అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ శ్రీమతి ఆర్ రమాదేవి తెలిపారు. ఈ పథకాన్ని ఆదిమ గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత మరియు సామూహిక అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని అడ్డాఘాట్ మరియు ఆర్.ఎస్. పల్లి గ్రామాలలో జనభాగీదారి అభియాన్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా గ్రామస్థులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్కా ఉద్దవ్ సూచనలు చేశారు.అనంతరం మండలం లోని రౌట్ సంకె పల్లి శాటిలైట్ సెంటర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, ఎస్సీఆర్పీలు రాథోడ్ రవీందర్, కూడ్మేత అనంత్, చాహకటి శ్యాంరావ్ స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు బోగారపు శంకర్, టెకం శంకర్ గుగ్లోత్ గోపాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అన్వేష్ రెడ్డి' బోరాంచు శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
**ఆదిలాలాబాద్ మే 20**



బేలా మండల కేంద్రంలో ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి జన్మదిన వేడుకలు భూదవారం ఘనంగా నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సామా రూపేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. యువ నాయకులు ప్రజలకు దగ్గరగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, యువత సమాజ సేవలో ముందుండటం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### కలెక్టర్ కె హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ప్రతినిధి, మే20 ( మీడియా టుడే ):**

జిల్లాలో మొదటి విడత ఇందిరంమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు బుదవారం కాగజ్ నగర్ పట్టణంలో పలు వార్డులను ఉమ్మడి జిల్లా ఎం ఎల్ సి దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి ఎన్ ప్రకాష్ రావు, తో కలిసి కలెక్టర్ సందర్శించి స్థానిక నాలుగు ,పదహారు వార్డులలో నిర్మాణంలో ఉన్న పలు ఇండ్లను పరిశీలించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడుతలో మజురైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు కాగజ్ నగర్ మున్సిపాలిటి కి మజురైన ఇండ్ల నిర్మాణాలు నాణ్యతతో జరిగేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్య వేక్షించాలన్నారు లబ్ధిధారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పని చేయలన్నారు వచ్చే నెలలో 2 వ విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుశీదని అర్హులైన లబ్దిదారులకు ఇల్లు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారుఈ కార్యక్రమ ములో మున్సిపల్ అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు , కౌన్సిలర్లు , కాలనీ వాసులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో డాంబర్ ప్లాంట్ కాలుష్య కలకలం

### ఊపిరాడక అల్లాడుతున్న ఆకులవారిగణపూర్ - ఎక్కిలా గ్రామాలు



**ములుగు జిల్లా (ఏటూరునాగారం మండలం)మే20(మీడియా టుడే)**

ములుగు జిల్లాఏటూరునాగారం మండలంలో వెలిసిన డాంబర్ ప్లాంట్ స్థానిక జనాభాకు శాపంగా మారింది. ప్లాంట్ చిమ్నీల నుంచి 24 గంటలూ వెలువడుతున్న దట్టమైన నల్లటి పొగ, రసాయన దుమ్ము చుట్టుపక్కల గ్రామాలను పూర్తిగా కమ్మేస్తోంది. ముఖ్యంగా ఆకులవారిగణపూర్, ఎక్కిలా గ్రామాల ప్రజలు ఈ కాలుష్య కోరల్లో చిక్కుకుని ఊపిరాడక నరకయాతన అనుభవిస్తున్నారు. కాలుష్య నియంత్రణ నిబంధనలను నిర్వాహకులు పూర్తిగా గాల్లోకి వదిలేశారని, అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి.. రోగాల బారిన పడుతున్న జనం!ప్లాంట్ నుంచి వచ్చే విషపూరిత వాయువుల వల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామాల్లో దట్టమైన పొగమంచు లాంటి వాతావరణం ఏర్పడుతోంది. దీనివల్ల కళ్లు మండటం, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్లపై, తాగునీటిపై, పంట పొలాలపై నల్లటి మసి పేరుకుపోతోంది. చిన్నపిల్లలు, వృద్ధులు దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. నిబంధనల ప్రకారం జనావాసాలకు దూరంగా ఉండాల్సిన ప్లాంట్, ఇంతలా కాలుష్యాన్ని వెదజల్లుతున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (గ్రాజదీ) అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు వెంటనే స్పందించాలి:**

**గ్రామస్థుల హెచ్చరిక**

ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ తీవ్రమైన సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు, కాలుష్య నియంత్రణ విభాగం తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే ప్లాంట్‌ను సందర్శించి, తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న ఈ ప్లాంట్‌ను ఇక్కడి నుంచి తరలించకపోతే, బాధిత గ్రామాల ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై సమీక్ష

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, - పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి

### చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు - నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు

**నిజామాబాదు మే20 (మీడియా టుడే ప్రతినిధి)**




నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాదు డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో నిజామాబాదు డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూసమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.నిజామాబాదు డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ , గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు , జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రగ్స్ , గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై “పీడీ యాక్ట్” వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా , ఇసుక , ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ యాదవ్ , సి.టి.సి, ఏ.సి.పి రాజశేఖర్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , సిసిఆర్బి సి.ఐ అంజయ్య , సి.ఐలు , ఎస్హెచ్ఓలు , ఎస్సైలు ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు

### రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే20 ( మీడియా టుడే ):** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్, కాగజ్ నగర్ మండలం దాదానగర్, కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని బుధవారం రాష్ట్ర ఆబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జిల్లాలో సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంచ్ అనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఏప్రిల్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్లు మంజూరయ్యాయని, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో ఆర్భాటాలకే పరిమితమయ్యారని, ప్రజా ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపు 4 లక్షల ఇల్లు 22 వేల 700 కోట్ల రూపాయలతో శ్రకారం చుట్టి అర్హులైన ఇంటి నిర్మాణ స్థాయికి అనుగుణంగా దశలవారీగా 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలో మాత్రమే కాకుండా అర్హత గల పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఆదివాసి జిల్లా కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లో జూన్ 2వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

**ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి.**

**మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి.**

**దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి.**

**పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్.**




**ములుగు జిల్లా మే20(మీడియా టుడే)**

చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, ూజు=ూ జజుూ డ్రూ= ఉ =ణ కమీషనర్, ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం మరియు ూజు=ూ కార్యక్రమా ల అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ములుగు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కూలీలు లను సమీకరించి ఎక్కువ మంది హాజరు అయి పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు ఉపాధి హామీ కూలీలు ఎక్కువ మొత్తంలో హాజరు అయి, 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు. ూష్ట్రవఖు సంఘాల సమ్మర్ కలెండర్ షెడ్యూల్ ప్రకారమే అమలు చేయాలి.ఈ సమావేశంలో డిఆర్డిఓ చంద్రశేఖర్, డి పి ఓ వెంకయ్య, మున్సిపల్ కమీషనర్ సంపత్,ూణ=ఙూ శ్రీనివాస్ ఎంపీడీవోలు, ఏపీఎం లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో అక్రమ మద్యం రాజ్యం

**గల్లీ గల్లీ బెల్ట్ షాపుల జాలం - ఎక్సైంజ్ అధికారులకు నెలనెల మామూలు**

**పట్టించుకోని అధికారులు**

**సంగారెడ్డి జిల్లా :-** నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ అక్రమ మద్యం వ్యాపారం అదుపుతప్పుతోంది. గ్రామాలు, తాండాలలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి, మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ చూసినా ఇళ్లలోనే బార్‌ల తరహాలో మద్యం అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.నిబంధనల ప్రకారం వైన్ షాపులు, బార్లు సమయపాలన పాటించాల్సి ఉండగా, బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలూ తెరుచుకుని అక్రమ విక్రయాలు జరుపుతున్నాయి. కోడి కూయకముందే ప్రారంభమయ్యే ఈ దుకాణాలు అర్ధరాత్రి దాకా నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయి.గ్రామాల్లోనే కొద్దిపాటి అదనపు ధర చెల్లిస్తే ఏ బ్రాండ్ మద్యం అయినా సులభంగా లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. క్వార్టర్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తూ అక్రమంగా దోపిడీ జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే... బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు ఏర్పాటు చేసి, బార్ అండ్ రెస్టారెంట్‌ల మాదిరిగా చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్ వంటి ఆహార పదార్థాలు అందిస్తున్నారు. దీంతో యువత మద్యం వైపు మరింతగా ఆకర్షితమవుతున్నారు.వైన్ షాపుల నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలపై




కాటన్‌ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిద్రావస్థలో ఉందని ప్రజలు మండిపడుతున్నారు.ంకా, కర్ణాటక నుంచి కల్తీ మద్యం తెచ్చి విక్రయిస్తున్నారన్న ప్రచారం స్థానికుల్లో భయాందోళనలకు దారితీస్తోంది. ఇలాంటి మద్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదు

# గుండాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**- 65 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 1 బొలెరో స్వాధీనం- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 20**

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామం నందు ఉదయం ఐదు గంటల నుండి 8 గంటల వరకు 100 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 65 ద్విచక్ర వాహనాలు, 5 ఆటో లను, ఒక బొలెరో ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అక్రమంగా కలప విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 15 వేల విలువ చేసే కలప ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా కటింగ్ యంత్రాన్ని సైతం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా, సత్ప్రవర్తనతో మెదలాలను తెలిపారు. గొడవలకు దారి తీసేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో జీవించాలని సూచించారు. ఇదివరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ఇంతకీ మారని పక్షంలో చివరగా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామ ప్రజలు నేరాలు చేసే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటినుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు సిహెచ్ రమేష్, నరేష్, సైలు, పద్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నియంత్రణ పోస్టర్లు విడుదల



**మందమర్రి / మీడియా టుడే,మే 20 2026:**

మంచిర్యాల జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మందమర్రి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రూ నాట్ మిషన్ ను వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ మండల అధికారులు ప్రజలలో క్షయవ్యాధి నియంత్రణ కోసం చేపట్టిన పోస్టర్లను కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలో ఐదు ఆరోగ్య కేంద్రాలలో ట్రూ నాట్ క్షయ వ్యాధి నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేసినట్లు, దీని ద్వారా ప్రజలకు సత్వర వైద్య సేవలు అందుబాటులోనికి రావడము నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని ప్రజలందరూ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా పాల్గొని ప్రజలలో అవగాహన కలిగించి వ్యాధి ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభలుతున్న ఎండలకు ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామాలలో ఆశ, ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని, ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగం కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ మెదక్ ఆర్డీవో రమాదేవి



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 20**

ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పై సమావేశం ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకతతో పని చేయాలన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.బీఎల్ఓలు పాస్వర్డ్ లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం జనభాగీదారి అభియాన్



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే20( మీడియా టుడే ):**

పి ఏంజన్ మన్ కార్యక్రమం ద్వారా ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జనభాగీదారి అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ శ్రీమతి ఆర్ రమాదేవి తెలిపారు. ఈ పథకాన్ని ఆదిమ గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత మరియు సామూహిక అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని అడ్డాఘాట్ మరియు ఆర్.ఎస్. పల్లి గ్రామాలలో జనభాగీదారి అభియాన్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా గ్రామస్థులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్కా ఉద్దవ్ సూచనలు చేశారు.అనంతరం మండలం లోని రౌట్ సంకె పల్లి శాటిలైట్ సెంటర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, ఎస్‌సీఆర్‌పీలు రాథోడ్ రవీందర్, కూడ్మేత అనంత్, చాహకటి శ్యాంరావ్ స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు బోగారపు శంకర్, టెకం శంకర్ గుగ్లోత్ గోపాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యు అటవీ భూములు సరిహద్దులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ కే హరిత



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే20 ( మీడియా టుడే ):** జిల్లాలోని రెవెన్యు అటవీ భూముల సరిహద్దు వివాదాలను త్వరగా పరిష్కరించడానికి రెవెన్యు అటవీ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు బుధవారం సమీకృత సమావేశనికి అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డెవిడ్ ,జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు ఆసిఫాబాద్ రాజస్వ మండలధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా వున్నా రెవెన్యు అటవీ భూములు సరిహద్దులను గుర్తించి వివాదాలను త్వరగా పరిష్కరించాలన్నారు సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా అదనపు కలెక్టర్ రెవెన్యు సబ్యులుగా జిల్లా అటవీ అధికారి కన్వీనర్ గా జిల్లా భూ కొలతల అధికారి సభ్యులుగా అదే విధంగా డివిజనల్ స్థాయిలో రెవెన్యు డివిజనల్ అధికారి చైర్మెన్ గా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సభ్యులుగా డివిజనల్ ఫారెస్ట్ అధికారి కన్వీనర్ గా డివిజనల్ భూ కొలతల అధికారి సభ్యులుగా కమిటిలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటూన్నామని అధికారులు సమన్వయంతో పని చేసి అటవీ రెవెన్యు భూముల సరిహద్దులను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు ఈ సమీక్షా సమావేశంలో జిల్లా భూ కొలతల అధికారి వినయ్ , రెవెన్యు, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరిన ధాన్యం సేకరణ ప్రక్రియ

**మరో వారం రోజుల్లో పూర్తి కానున్న కొనుగోళ్లు**

**వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



**నిజామాబాద్, మే 20 (మీడియా టుడే ప్రతినిధి)**

జిల్లాలో యాసంగి--2026 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మరో వారం రోజుల్లోపు ధాన్యం సేకరణను పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఆమె వెల్లడించారు.ప్రభుత్వం తరపున ధాన్యం సేకరణ కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఈసారి జిల్లాలో మొత్తం 739 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, సుమారు రూ.1,500 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా, రైతుల ఖాతాల్లో రూ.1,320 కోట్ల బిల్లులు జమ అయినట్లు వివరించారు. ధాన్యం సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ఇప్పటికే 430 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 40 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, మరో వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోళ్లు పూర్తి అవుతాయని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్న కారణంగా ఇప్పుడిప్పుడే దిగుబడులు వస్తుండటంతో, అలాంటి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాగా, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లుల అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద రైతులు, హమాలీల కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ సాచెట్లు, మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొన్ని రైస్‌మిల్లుల వద్ద మధ్యాహ్న సమయంలో ఉచిత భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ చివరి దశలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తూ, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండటంతో పాటు, ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలను సమకూర్చినట్లు, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలీ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 20**



జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతూ పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈరోజు బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామస్థాయిలో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల పరిధిలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా గుడుంబా లేకుండా, ప్రభుత్వ రాహితీ బియ్యం అక్రమంగా తరలకుండా, పశువుల రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సిఐ డి గురుస్వామి, బజార్హత్నూర్ ఎస్ఐ జి రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాటు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత - కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,**



**మే 20( మీడియా టుడే ):** జూన్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా పర్యటనకు వస్తున్నందున ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జూన్ 2న కెరమెరి మండలం కొలాం కొఠారి గ్రామంలో 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్న సందర్భంగా కొఠారి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ముఖ్యమంత్రిచే గృహప్రవేశం ఉంటుందని, పూర్తి చేయాలని తెలిపారు. హెలి ప్యాడ్ నిర్మాణం కొరకు పోలీస్, రెవెన్యూ, రహదారులు భవనాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో వెళ్లే సి సి రోడ్డు విస్తరించి నూతన సలహాదారి నిర్మాణ పనులను యుక్త ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. షామియానా, స్వాగత తోరణాలు, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయని, ఆదిత్యగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలి

**పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్**




అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలి అని పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా, ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణ కు సంబంధించి చేపట్టిన పనుల వివరాలను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ చర్యలకు గాను గత సంవత్సరం రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులు పకడ్బందీగా కొనసాగాలని తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఉష్ణోగ్రతలు అధికమయ్యే సమయానికి ముందే పనులు ముగించాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల ప్రాంతాలలో ఖచ్చితంగా త్రాగునీరు, టెంట్ ఉండాలని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో భాగంగా కల్పించాలని అన్నారు.ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

**జిల్లాలోని ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - జిల్లా స్థాయి సభపై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 20** : ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22 వ తేదీన జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ నిర్వహణపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆవిష్కరించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు ప్రభుత్వం రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చి 6 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించడంతో పాటు ప్రతీ వారం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణం రగుడు సమీపంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లి లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా 22 వ తేదీ సాయంత్రం సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, ఎల్డీఎం మల్లికార్జున రావు, డీఎంహెచ్ఓ రజిత తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ జోన్ల వల్ల రైతులకు అన్యాయం

**బీజేపీ నేతలు- 13 ఏళ్లుగా జోన్లలో మార్పులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు**

**రైతులకు అనుకూలంగా మాస్టర్ ప్లాన్ సవరించాలని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా కు వినతి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 20):** హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో అమలవుతున్న జోన్ల వ్యవస్థ కారణంగా పేద, అమాయక రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. రైతులకు అనుకూలంగా జోన్లను పునర్వ్యవస్థీకరించి కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరుతూ తెలంగాణ గవర్నర్‌శివ్ ప్రతాప్ శుక్లా కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అర్బన్ అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ లు మాట్లాడుతూ,... హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లోని జోన్ల విధానం కారణంగా పేద, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల భూములను కన్జర్వేషన్ జోన్లలో ఉంచడం వల్ల సొంత భూముల్లో ఇళ్లు కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో 2013లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌లో గత 13 ఏళ్లుగా ఎలాంటి మార్పులు చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 11 జిల్లాల్లోని 104 మండలాల పరిధిలో 1,355 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భూములను కన్జర్వేషన్ (వ్యవసాయ), పబ్లిక్/సెమీ పబ్లిక్, రిక్రియేషన్, ఓపెన్ స్పేస్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్ట్, పెరి అర్బన్, రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, మల్టిపుల్ యూజ్ తదితర జోన్లుగా విభజించారని వివరించారు. అయితే చిన్న, సన్నకారు రైతుల భూములు కన్జర్వేషన్ జోన్లలోకి వెళ్లడం వల్ల వారి సొంత భూముల్లో ఇళ్లు కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభావశీలుల భూములు రెసిడెన్షియల్, మల్టిపుల్ యూజ్ జోన్లలో ఉండడంతో వారు భారీ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇది పేద--ధనికుల మధ్య తీవ్ర అసమానతలకు దారితీస్తోందని తెలిపారు. రింగ్ రోడ్ పరిధిలోని రైతుల భూములను రెసిడెన్షియల్, మల్టిపుల్ యూజ్ జోన్లుగా మార్చాలని, రింగ్ రోడ్ వెలుపల రైతులు తమ అవసరాలకు అనుగుణంగా జోన్ మార్పుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే జోన్ మార్పు ప్రక్రియను సరళీకరించడంతో పాటు నిర్మాణ అనుమతులను వేగవంతం చేయాలని కోరారు. రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లకు అనుసంధానం కల్పించడంతో పాటు గౌడవెల్లి, ఘట్‌కేసర్, శంషాబాద్, నాగులపల్లి ప్రాంతాల్లో రైల్వే లైన్లపై వంతెనల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు టి. అంజన్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లెం బాల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎం. కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్కా శంకర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 20 :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అవసరమైన సమాచారం, అత్యవసర సేవలు అందించేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కంట్రోల్ రూమ్‌కు 9030632608 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. భక్తులు ఏవైనా సమస్యలు, సూచనలు లేదా సహాయం అవసరమైతే వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులు సహకరించి, అధికారులు సూచించిన మార్గదర్శకాలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రయాణికులకు నీడ ఏర్పాటు

### --మీడియా టుడే కథనానికి స్పందన



**రాయికల్-మీడియా టుడే-మే 20:** రాయికల్ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం గ్రీన్ పరదాను మున్సిపల్ పాలక వర్గం సూచనలతో సిబ్బంది బుధవారం ఏర్పాటు చేశారు. ఈ నెల 17న మీడియా టుడే లో ప్రచురితమైన "నిర్వహణలో నిర్లక్ష్యం.. ప్రయాణికుల్లో నిరుత్సాహం..." అనే కథనానికి మున్సిపల్ పాలక వర్గం, అధికారులు స్పందించి గ్రీన్ పరదా మళ్ళీ ఏర్పాటు చేశారు. దీంతో బస్టాండ్ లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఎండ నుండి ఉపశమనం లభించింది.

## గుడుంబా స్థావరంపై గీసుగొండ పోలీసుల దాడి -- ముగ్గురు అరెస్ట్



**వరంగల్ జిల్లా బ్యూరో మే 20,మీడియా టుడే.** గీసుగొండ, మండలంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై గీసుగొండ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. శివారులోని జాన్పాక ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడి చేపట్టారు. ఈ సందర్భంగా తేజావత్ కాస్నా, పోలేపాక జోసెఫ్, తేజావత్ సురేష్ అనే ముగ్గురు వ్యక్తులు గుడుంబా తయారీలో పాల్గొంటున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. దాడిలో సుమారు 200 లీటర్ల గుడుంబా పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేయడంతో పాటు సిద్ధంగా ఉన్న 05 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ గుడుంబా తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయాలు పూర్తిగా చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గుడుంబా సేవించడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, ప్రాణాపాయం మరియు మరణాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన ఆయన, ఇలాంటి కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఇ.ఎస్.ఐ టెండర్ల గడువు జూన్ 10 వరకు పొడిగింపు

### అర్హత కలిగిన అన్ని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు అవకాశం

### అవుట్‌సోర్సింగ్ సేవలకు దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 20):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఇ.ఎస్.ఐ డిస్పెన్సరీలలో అవుట్‌సోర్సింగ్ సేవల కోసం జారీ చేసిన టెండర్ల దరఖాస్తుల స్వీకరణ గడువును జూన్ 10 వరకు పొడిగించినట్లు జాయింట్ డైరెక్టర్ (ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్) కార్యాలయం వెల్లడించింది. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అవుట్‌సోర్సింగ్ కమిటీ ఛైర్మన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది గతంలో టెండర్ దరఖాస్తుల స్వీకరణకు మే 18 వరకు గడువు నిర్ణయించగా, తాజాగా దానిని జూన్ 10 వరకు పొడిగించినట్లు తెలిపింది. టెండర్లను తెరవడానికి సంబంధించిన తేదీని దరఖాస్తుల విక్రయం పూర్తయిన అనంతరం ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ టెండర్ ప్రక్రియలో గతంలో ఎంప్యానెల్ చేసిన ఏజెన్సీలతో పాటు అర్హత కలిగిన అన్ని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు పాల్గొనవచ్చని స్పష్టం చేసింది. టెండర్ దరఖాస్తు ఫారం కోసం రూ.2,000 విలువైన డిమాండ్ డ్రాఫ్ట్‌ను "జిల్లా కలెక్టర్/ఛైర్మన్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా" పేరిట తీసుకుని దరఖాస్తుతో పాటు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. అలాగే ఎంపికైన ఏజెన్సీ సెక్యూరిటీ డిపాజిట్/ఈఎండీ కింద రూ.5 లక్షలను "జిల్లా కలెక్టర్/ఛైర్మన్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా" పేరిట డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఆసక్తి కలిగిన అర్హత గల ఏజెన్సీలు పొడిగించిన గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించింది. ఈ మేరకు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# గతంలో పట్టాలు పొందిన 1500 మందికి స్థలాలు కేటాయించాలి: ఆర్. కృష్ణయ్య

### ప్రభుత్వ భూముల వేలానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడి

### పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 20):** గతంలో పట్టాలు పొందిన 1500 మంది పేదలకు స్థలాలు కేటాయించి పొజిషన్ ఇవ్వాలని, ప్రభుత్వ భూములను వేలం వేయకుండా పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ప్రజలు బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో నినాదాలతో కలెక్టరేట్ పరిసర ప్రాంతం దద్దరిల్లింది. విషయం తెలుసుకున్న పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ 2002 నుంచి 2004 మధ్యకాలంలో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు కృష్ణన్న, గుడిసెవాసుల సంఘం అధ్యక్షుడు భాకీ రవి ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించారని తెలిపారు. ఆ సమయంలో ఉప్పల్ మండలం జైపూర్ కాలనీ, నాగోల్ సమీపంలోని పత్తులగూడలో జీవనం సాగిస్తున్న పేద, అసంఘటిత కార్మిక కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. దీనిపై అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించి అర్హులైన 1500 మందిని గుర్తించి ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలోని సర్వే నంబర్--66లో ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ పట్టాలు జారీ చేశారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు భూములపై పొజిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు గ్రామస్తుల అభ్యంతరాల కారణంగా పేదలు గుడిసెలు కూడా ఏర్పాటు చేసుకోలేకపోయారని పేర్కొన్నారు. పట్టాలు పొందిన పేదలు రెండు దశాబ్దాలుగా స్థలాల కోసం పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పట్టాలు పొందిన అర్హులైన పేదలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవైపు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా ఇబ్బంది పెడుతూ, మరోవైపు ప్రభుత్వ భూములను వేలం వేసి భారీ మొత్తాలకు విక్రయించడం సరికాదన్నారు. ప్రభుత్వ భూములు ఇల్లు లేని పేదలకు కేటాయించాలని, వాటిని విక్రయించడం సరైన విధానం కాదన్నారు. ఈ ధర్నాలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ పర్లగోర్ల మోదీరాందేవ్, భీంరాజ్, భాకీ రవి, అనంతయ్య, అజయ్, రాజేందర్, ములుగు నవీన్, భాకీ సోమయ్య, పగిళ్ల సతీష్, ఉప్పలయ్య, వెంకన్న, అయ్యన్న, మూర్తయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# 6 చింతల్ తండ జంట హత్య కేసులో న్యాయం విజయం

### ప్రభుత్వానికి, పోలీసు శాఖకు, న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ విక్రమ్



**వరంగల్ జిల్లా బ్యూరో మే 20,మీడియా టుడే.** చెన్నారావుపేట మండలం లోని పరిధిలోని లో సంచలనం సృష్టించిన జంట హత్య కేసులో న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తండా సర్పంచ్ విక్రమ్ తెలిపారు. నిరపరాధులైన శ్రీను, సుగుణ దంపతులను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడికి కోర్టు ఉరిశిక్ష విధించడం ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం జరిగినట్లయిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ మాట్లాడుతూ.. చట్టం ముందు ఎవరైనా సమానమేనని, నేరం చేసిన వారు ఎంతకాలమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరనే నమ్మకాన్ని ఈ తీర్పు మరింత బలపరిచిందన్నారు. గ్రామ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కేసును అత్యంత బాధ్యతాయుతంగా విచారించి నిందితుడిని చట్టం ముందు నిలబెట్టిన పోలీసు శాఖ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కేసు నమోదు చేసిన మొదటి రోజు నుంచే ఆధారాలను సేకరించి, సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన చెన్నారావుపేట పోలీసులు, నెక్కొండ సర్కిల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారుల కృషి ప్రశంసనీయమన్నారు అదేవిధంగా కోర్టులో బలమైన వాదనలు వినిపించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేసిన ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బందికి కూడా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసులో సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధుల పాత్ర కూడా మరువలేనిదని పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి దారుణ ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సర్పంచ్ విక్రమ్ పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు.

# ఎండలు,వడగాల్పుల తీవ్రత విపరీతంగా ఉంది ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### - సీఎం రేవంత్ రెడ్డి - కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 20:** రాష్ట్రంలో తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చూ=రా ప్యాకెట్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే వెంటనే తగిన వైద్య సహాయం అందించాలని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో అవసరమైన మేరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్న ప్రయాణాలు చేయకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు కు ఆదేశించారు.

# దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా స్వర్ణకారులను రెచ్చగొట్టే కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

### - ప్రధాని మోదీ సూచనలు దేశ ఆర్థిక రక్షణ కోసమే

### - భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు

**గుంటూరు: మీడియా టుడే: మే 20** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ఆర్థిక పరిస్థితులు, విదేశీ మారక నిల్వలు, పెట్టుబడి సమతుల్యత మరియు భారత ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇచ్చిన సూచనలను కొందరు కార్పొరేట్ బంగారు వ్యాపార సంస్థలు కావాలనే వక్రీకరించి దేశంలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రధాని మోదీ ఎప్పుడూ దేశ ప్రయోజనాలను ముందు పెట్టి మాట్లాడే నాయకుడని, ఆయన ఇచ్చే ప్రతి సూచన వెనుక దేశ ఆర్థిక భద్రత మరియు సామాన్య ప్రజల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కానీ కొన్ని పెద్ద కార్పొరేట్ బంగారు కంపెనీలు తమ వ్యాపార లాభాల కోసం కోట్లాది స్వర్ణకారులను భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయిస్తున్నాయని వై.వి.సుబ్బారావు ఆరోపించారు. దేశంలో రెండు కోట్ల మంది స్వర్ణకారులు ఉన్నారని చెప్పి వారిని రెచ్చగొట్టడం, ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయించడం పూర్తిగా బాధ్యతారాహిత్య చర్య అని అన్నారు. తమ వ్యాపార ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజల్లో ఆందోళనలు సృష్టించడం అత్యంత దురదృష్టకరమని సుబ్బారావు పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో దేశాన్ని అస్థిరపరిచే విధంగా, పెట్టుబడి వ్యవస్థను దెబ్బతీసే విధంగా, ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో చిన్న వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులు, స్వర్ణకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, ముద్ర లోన్స్, పీఎం విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం అందిస్తోందని గుర్తుచేశారు. దేశ ప్రజలు తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా, కార్పొరేట్ ప్రయోజనాల కోసం జరుగుతున్న దుష్ప్రచారాలను గుర్తించాలని వై.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు. దేశం ముందు -- వ్యాపార లాభాలు తర్వాత అనే భావనతో ప్రతి భారతీయుడు ఆలోచించాలని ఆయన అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడం కోసం ప్రధాని మోదీ గారు కృషి చేస్తున్నారని, అలాంటి నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను దేశ ప్రజలు ఎప్పటికీ సహించరని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు స్పష్టం చేశారు.




Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103